
16వ పేజీలో...

## తెలంగాణ ప్రాంత విద్యాభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం: సీఎండీ బలరామ్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 26, మే 2025 16 పేజీలు



2వ పేజీలో...

# ఆరోగ్య పరిరక్షణ.. చర్యలు

**మున్సిపాలిటీల పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పై ఫోకస్**

**సఫాయిమిత్ర సురక్ష అమలుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి**

**ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన**

**సంవత్సరంలో రెండుసార్లు వైద్య పరీక్షలు**

**ఇక వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు**

**మార్గదర్శకాల కోసం ఎదురుచూపులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ మున్సిపాలిటీలలో ఎన్ని సమస్యలు ఉంటాయో తెలిసిందే. జనాభా అధికంగా ఉండటము రహదారులన్నీ చెత్తతో నిండితే శుభ్రపరచడం చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ లకు తరలించటం తదితర సేవలను పారిశుధ్య కార్మికులు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు అందిస్తున్నారు. నిత్యం పారిశుధ్య పనులపై దృష్టి సారిస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అపరిశుభ్రత నెలకొంటే లేనిపోని రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే పారిశుధ్య కార్మికులు చెత్త తొలగించే విషయంలో శుభ్రతను నెలకొల్పే విషయంలో అందిస్తున్న సర్వీసు ఎనలేనిది. చేసే పని ఎంతో కఠినమైనప్పటికీ పారిశుధ్య కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా తడి, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యాడ్స్కు తరలిస్తూ తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్నారు. వారి

# రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకు మృతి




16లో...
















## ఆరోగ్య పరిరక్షణ చర్యలు

### (మొదటి పేజీ తరువాయి..)

సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వము పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించింది. వారు అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండేలా రక్షణ చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వము పూనుకుంది. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా సఫాయి మిత్ర సురక్ష ప్రవేశపెట్టి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. వైద్య శిబిరాలను మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసి ఆరోగ్య పరిరక్షణ కిట్లు అందజేయాలని నిర్ణయించారు. గ్రామాల్లో పారిశుధ్యం నివారించాలంటే ఎంత కష్టమవుతుందో అందరికీ తెలిసిందే. కాల్వలను శుభ్రం చేయటం చెత్తకుప్పలు తొలగించటం అంతర్గత రహదారులను ఊడవటం, మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించాల్సిన విధులన్నీ బాధ్యతాయుతంగా చేస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించారు. పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో లబ్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలు జరగలేదు. ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు సరిగా అందలేదు. సౌకర్యాలు అన్ని పారిశుధ్య కార్మికులకు అందించే విధంగా కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు మరో మారు జారీ చేసింది. సఫాయిమిత్ర సురక్ష పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్ణయించింది. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశించింది. అనారోగ్యంగా ఉంటే మెరుగైన వైద్యము అందేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. దగ్గరలోని ఆసుపత్రులను సంప్రదించి వైద్య సేవలు అందించేలా చూడాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించేటప్పుడు స్థానిక వైద్యశాఖ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించాలని సూచించారు. సాధారణ వైద్యాన్ని స్థానికంగానే అందించేలా మరి వ్యాధి తీవ్రత ఎక్కువైతే హైదరాబాదు తరలించాలని నిర్ణయించారు. పారిశుధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నదే సఫాయిమిత్ర సురక్ష లక్ష     ్యం. వర్షాకాలం వచ్చిందంటే పారిశుద్ధ్య సమస్య తీవ్రమోతుంది. సీజనల్ వ్యాధులు ప్రభలుతాయి. ఈ క్రమంలో పారిశుధ్య కార్మికులు సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషి చేయాల్సి వస్తుంది. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను తట్టుకునేందుకు గాను కార్మికులకు ఆరోగ్య రక్షణ కిట్లు ఇవ్వనున్నారు. అంటు వ్యాధులు అరికట్టడానికి తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు ఎలా పాటించాలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, కాళ్లకు పొడవాటి బూట్లు, తల రక్షణకు హెల్మెట్ ఇవ్వనున్నారు. ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించి అనారోగ్యానికి గురికాకుండా చూస్తారు. కేంద్ర ప్రభుత్వము సఫాయిమిత్ర సురక్ష ప్రవేశపెట్టినందున పకడ్బందీగా అమలు చేయనున్నారు. ఆయా మున్సిపాలిటీలలో కూడా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకొని సఫాయిమిత్ర సురక్ష పథకాన్ని అమలు చేయనున్నారు. ఇది ఇలా ఉండగా వీధి వ్యాపారులను ఆదుకునేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. చిన్న మొత్తంలో రుణాలను ప్రస్తుతము అందిస్తుంది. వడ్డీ నుంచి విముక్తి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వము 2020 జూన్లో ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ నిధి యోజన ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మున్సిపాలిటీల పరిధిలో వీధి వ్యాపారులకు తొలి విడత 10 వేల రూపాయలు, రెండో విడత 20వేల రూపాయలు, మూడో విడత 50వేల రూపాయల చొప్పున రుణాలు ఇచ్చింది. ఈ పథకానికి ఐదు సంవత్సరాలు నిండడంతో కేంద్రం రుణాల మంజూరు తాత్కాలికంగా నిలిపివేసినట్లు మెప్మా అధికారులు అంటున్నారు. రుణాల ప్రక్రియను నిలిపివేసిన కేంద్రం గత ఏడాది డిసెంబర్లో వెబ్సైట్ మూసివేసింది. క్రమంలో ఆత్మనిర్భర్ నిధి పథకం కింద క్రెడిట్ కార్డులు ఇచ్చేందుకు నిర్ణయించారు. అయితే మున్సిపాలిటీల పరిధిలోని వీధి వ్యాపారులు బ్యాంకులకు ప్రతినెల సకాలంలో వాయిదాలు చెల్లించిన వారిని గుర్తిస్తారు. నాలుగో విడత కింద ప్రారంభించనున్న ఆత్మ నిర్భర్ నిధి క్రెడిట్ కార్డులు పంపిణీ చేస్తారు. క్రెడిట్ కార్డు రుణ పరిమితి విలువ ఎన్ని వేలు ఉంటుంది అనే విషయమై స్పష్టత రాలేదు. కేంద్ర ప్రభుత్వము స్పష్టత ఇవ్వాల్సి ఉంది. వీధి వ్యాపారులు తమకు అవసరం ఉన్నప్పుడే క్రెడిట్ కార్డు ద్వారా కావలసిన పైకాన్ని డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. నెల రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించాలి. అవసరమనుకుంటే తిరిగి క్రెడిట్ కార్డు ద్వారా పైకం తీసుకోవచ్చు. మార్గదర్శకాల కోసం మున్సిపల్ అధికారులు ఎదురుచూస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర



*కోదాడ, మే 25, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కీలక పాత్ర పోషించిందని టి యు డబ్ల్యూ జె 143 జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ రావు నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావులు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 31న హైదరాబాదులో నిర్వహించనున్న టీజేఎఫ్ రజితోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆకాంక్షి          స్తూ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం బలహీనమైన ప్రతి సందర్భంలోనూ టీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సజీవంగా ఉంచేందుకు సముచిత పాత్ర పోషించిందన్నారు.. రాష్ట్ర ఆవిర్భావం కోసం అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి న ఘనత టీజేఎఫ్ కు దక్కుతుందన్నారు. రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో... టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంక వెంకటరత్నం, యూనియన్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపాటి సురేష్ ,రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జూలూరి వీరభద్రం ,అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ, శివదాసు శ్రీహరి, నాయిని మల్లయ్య, ఆలూరి చరణ్ ,వేజెండ్ల శివనాగు, తునిగర్ సైదులు, నేలమరి శ్రీకాంత్, చలిగంటి రంగా, శ్రీరామ్ రవికుమార్ ,గంగిరెడ్డి అశోక్ రెడ్డి, గడ్డం అంజి ,అమరబోయిన వీరబాబు ఉన్నారు.

## రసాయన ఎరువులు వాడొద్దు

*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బృందావన పురం, వేణుగోపాలరం, కేశ్వాపురం, కరివిరాల, కాగితారామచంద్రపురం గ్రామాలలో ఆదివారం నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) స్వచ్ఛందంగా ప్రకృతి వ్యవసాయం పై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వచ్చే వానాకాలం నుండి ప్రతి రైతు ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. కాలానుగుణంగా వ్యవసాయం లో అనేక మార్పులు వచ్చాయని, రాసాయనాల వినియోగం పెరిగిందని దీంతో రోగాల పాలవుతున్నామన్నారు. కాబట్టి ప్రతి రైతు ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న సహజ వనరులు ఉపయెగించుకోవాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమని రైతులకు వివరించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 200607 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం



పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన గురువులు చింతలపాటి వాణి, రమణమ్మ, అనురాధ, చాంప్లా, నెహ్రు, రాంబాబు, మూర్తి, కోటయ్యలను ఘనంగా సన్మానించారు. మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకున్నందుకు ఆనందంగా ఉందని వారన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యాబోధనతో జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. తమ పిల్లలను మంచిగా చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని గురువులు అన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

*మునగాల మే 25 ప్రభాతవార్త*

రాజకీయాలకు అతీతంగా నిజమైన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను పారదర్శకంగా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి రుణాలు, యూనిట్లు మంజూరు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ ఆధారంగా యూనిట్లు మంజూరు చేయాలనే నిబంధనలు ఇతర మార్గదర్శకాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. గత పదిహేనులుగా తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా నిరుద్యోగ యువత విద్యా ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఏడాదికి రెండు లక్షలు ఉద్యోగాలు చొప్పున భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది అది అమలు చేస్తూనే గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. రాజీవ్ యువ వికాసం పథకం ఎంపికలో ఎలాంటి కొర్రీలులేకుండా నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలి. ఈ సమావేశంలో సతీష్, సైదులు, వినోద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయంలో ప్రత్యేక పూజలు

*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన నడిగూడెం లో గట్టు మైసమ్మ దేవాలయం వద్ద ఆదివారం బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు బండారు కవితా రెడ్డి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గట్టు మైసమ్మను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కుమారి మృతికి సంతాపం

*మునగాల మే 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొక్కిరేణి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు భార్య ములకలపల్లి కుమారి మృతికి సంతాపాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి తెలిపారు.ఇటీవల మృతి చెందిన ములకలపల్లి .కుమారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేసి ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ములకలపల్లి .కుమారి మృతి చెందటం వారి కుటుంబానికి తీరనిలోటని వారన్నారు.రాజకీయాల్లో భర్తకు చేదోడు వాదోడుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉంటూ సిపిఎం పార్టీ అభివృద్ధికి మంచి కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమం లో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు కొక్కిరేణి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు అశోక్ కుమార్ మునగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదారావు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి రవి వీరయ్య సిపిఎం సీనియర్ నాయకులు దేవర వెంకటరెడ్డి గట్టు నరసింహారావు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలి

*నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీలలో పనులు చేపట్టి పూర్తిచేసిన వాటన్నింటికీ పూర్తిస్థాయి బిల్లులు చెల్లించాలని పలువురు తాజా మాజీ సర్పంచు లు కోరుతున్నారు. లక్షల రూపాయల్లో బిల్లులు రావాల్సి ఉందని అంటున్నారు. ప్రస్తుతము కేవలం 10 లక్షల లోపు బిల్లులు మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైంది కాదన్నారు. ఏ గ్రామంలో ఎన్ని లక్షల పెండింగ్ బిల్లులు రావాలో చూసి పూర్తిస్థాయి బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లిస్తున్నందున బిల్లులు మరింత పెండింగ్ పెడితే వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే నెలవారీగా తెచ్చినప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈలోపే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నారు.

# కొణిజర్ల మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం...

- బైక్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు..
- వ్యక్తి మృతి..
- కూతురు వైద్యం కోసం వెళ్లి వస్తూ అనంత లోకాలకు..

కొణిజర్ల మే 25 ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా మండల కేంద్రమైన కొనిజర్ల లోని రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీస్ స్థానికుల కథనం ప్రకారం మండలంలోని పెద్ద రామాపురం గ్రామానికి చెందిన ఇనుప నూరి నాగేశ్వరరావు 35 మృతుడు ఖమ్మం వైపు నుండి ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళుతుండగా మండల కేంద్రమైన కొనిజర్ల ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఎస్సీ కాలనీ సమీపంలో మధిర వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తలభాగం తీవ్రంగా నుజ్జునుజ్జై మెదడు బయటికి రావటంతో తీవ్ర రక్తపమడుగులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఇనుపనూరి నాగేశ్వరరావు తన కుమార్తె లక్ష్మి ప్రియాకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల నిమిత్తం చేర్పించి తిరిగి ద్విచక్ర వాహనంపై డబ్బులను సమీకరించేందుకు వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోడ్డు ప్రమాదంలో మృత్యు ఒడిలోకి చేరటంతో వారి కుటుంబం పెద్దదిక్కుని కోల్పోయి అనాధగా మారింది. ఒకపక్క కూతురు ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చేర్పించి డబ్బులు సమీకరించుకొని తమ కూతురిని కాపాడుకుందాం అని తపనతో వస్తున్న నాగేశ్వరరావుకు రోడ్డు ప్రమాదం రూపంలో మృతిచెంది అనంతలోకాలకు చేరడంతో వారి కుటుంబ సభ్యులు మృతుని వద్ద రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టిస్తుంది. మృతునికి భార్య సుష్మ ముగ్గురు కుమార్తెలు లక్ష్మి ప్రియా, లక్ష్మి ప్రసన్న, అక్షయ లు ఉన్నారు. ఈ ఘటన విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## తెలంగాణ ప్రభుత్వం మెకానిక్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

### మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు

వరంగల్ కలెక్టరేట్ మే 25 ప్రభాత వార్త:




టూ వీలర్ మెకానిక్ల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు ప్రభుత్వాన్ని కోరారు. టూ వీలర్ మెకానిక్స్ సమస్యల సాధన కొరకు నగరంలోని రంగసాయి పేట లోని గల ఓ ప్రయివేట్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరం గల్ జిల్లా అధ్యక్షులు యం డి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తోడేటి బాబు మాట్లాడుతూ.. టూ వీలర్ మెకానిక్ లు కనీస ఆదాయం లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారన్నారు. మెకానిక్ లు బైక్ రిపేరింగ్ చేసే సమయంలో ఆయిల్, పెట్రోల్, పొగ వలన అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఆసుపత్రికి వెళితే కనీసం వైద్య పరీక్షలకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యలతో వృద్యాప్యంతో అవస్థలు పడుతున్నారని వృద్యాప్య మెకానిక్ లకు ప్రభుత్వం నెలకు పది వేల రూపాయల పించన్ అందించి ఆదుకోవాలని కోరారు.. అవసరం అయితే ఆటోస్పేర్ పార్ట్స్ పై మరో 3 శాతం పన్నును విదించి వాటిని మెకానిక్ల సంక్షేమం కొరకు వినియోగించ కోవచ్చన్నారు. వరంగల్ అధ్యక్షులు యం డి జాఫర్ మాట్లాడుతూ ప్రభుత్వం కుల వృత్తులకు చేయూతను అందిస్తున్నట్లుగానే టూ వీలర్ మెకానిక్ షాపులకు ఉచితంగా విద్యుత్తు అందించాలన్నారు. పని చేసే ప్రతి మెకానికకు వేతనాల చట్టం ప్రకారం కనీస వేతనం ఇచ్చేలా చట్టం తీసుకురావాలన్నారు. హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో బైక్ మెకానిక్ పై సాంకేతి నైపుణ్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణను అందించాలన్నారు. సాంకేతికత ఆధారంగా కంప్యూటర్, "ఏఐ టెక్నాలజీతో బైక్ రిపేరింగ్ చేసే విధంగా మెకానిక్ లను తీర్చి దిద్దాలన్నారు. మెకానిక్ కు సబ్సీడి రుణాలు అందించి ఆర్థికంగా కుదేలైన మెకానిక్ లను ఆదుకోవాలన్నారు. జిల్లా మండల కేంద్రాలలో మెకానిక్ ల కొరకు ఆటోనగర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీ బాధ్యులు, మెకానిక్ లు సర్వో ఆయిల్ కంపెనీ ప్రతినిదులు పాల్గొన్నారు.

# తిరంగా.. దేశభక్తి ఉప్పొంగంగా..!!!

### పరకాల లో ర్యాలీ విజయవంతం!!

### కదం తొక్కిన నేతలు, సంఘాలు, యువకులు

పరకాల మే 25 (ప్రభాత వార్త)

పాకిస్తాన్ పై భారత సైనిక దళాలు ఆపరేషన్ సిందూరు ద్వారా సాధించిన నేపథ్యంలో పరకాల లో నిర్వహించిన తిరంగా యాత్రలో అడుగడుగునా దేశభక్తి ఉప్పొంగింది. ఆదివారం తిరంగా అభియాన్ కమిటి, పలు సంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ర్యాలీ విజయవంతం అయ్యింది. పట్టణంలోని పోచమ్మ దేవాలయం నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది. ఈ ర్యాలీలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ఆయా పార్టీల నేతలు నాయకులు, యువకులు కదం తొక్కారు. మనం సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. పట్టణంలో ర్యాలీ దేశభక్తి ఉప్పొంగేలా సాగింది. అనంతరం పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మానవ హారం చేపట్టారు. ర్యాలీలో వందే మాతరం, జాతీయ గీతాలను ఆలాపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ తో పోరాడిన భారత సైనికులకు మద్దతు తెలిపారు. భారత సైనిక దళాలకు మనోధైర్యం నింపడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో మన సైనికులు తమ శక్తి ఏపాటిదోరుచిచూపించారని, మరోసారి భారత దేశంపై ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడాల్సి న విధంగా దేశ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నారి శక్తి మనులు వంగర సుమలత, జగతి, దార్ల మీనాక్షి , పల్నాటి చలిశ్రుప్రీతి, పల్నాటి హిమాలయ, సంగీత, గండ్ర శ్రీనివాస్, పల్నాటి సతీష్, రమేష్, నాగరాజు, రఘు, డాక్టర్ కాశిప్రసాద్, డాక్టర్ రాజేశ్వరప్రసాద్, డాక్టర్ సంతోష్, డాక్టర్ రజినీకాంత్, జంగేటిసారంగపాణి, సతీష్, శ్రీకాంత్, రమేష్, వీరస్వామి, జయంత్ లాల్, సునీల్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు

### - 120 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

గుండాల మే 25 ప్రభాతవార్త,





గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాయిగూడెం గ్రామ పొలిమేరలో గుడుంబా స్థావరాలపై ఆదివారం సీఐ ఎల్ రవీందర్ ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. కన్నాయిగూడెం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుడుంబా తయారీ జోరుగా సాగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు గుండాల పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 1200 లీటర్ల పానకం ధ్వంసం చేయటం జరిగింది. గుడుంబా స్థావరం నిర్వాహకులు 1. మోహన్, గుండాల తండ, 2. భూక్యా రాజు, నర్సాపురం తండలను తహసీల్దార్ ముందు హాజరు పరిచి బైండోవర్ కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. ప్రభుత్వం నిషేదించిన గుడుంబా ను ఎవరైనా తయారు చేసిన, సరఫరా చేసిన, అమ్మిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేద మృతి...

చింతకాని ప్రభాతవార్త మే 25 :



మండల పరిధిలో వందనం గ్రామంలో మిట్టపల్లి వెంకటేశ్వర్లు కు చెందిన పాడిగేద విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వందనం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది ప్రతిరోజు లాగానే వెంకటేశ్వర్లు ఆదివారం తనకున్నటువంటి రెండు గేదలు తోలుకొని పొలానికి వెళ్లాడని తెలిపారు. పొలంలో మేతమేస్తూ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తల రుద్దుకుంటున్నారు. దీంతో విద్యుత్ స్తంభం లో ఉన్న ఇనుప తీగ బయటకు ఉండటంతో తలకు అంటుకొని గేది అక్కడికక్కడే మృతి చెందింది అని తెలిపారు. దీంతో ఆ రైతు లబోదిబోమని కేకలు వేసిన గాని ప్రయోజనం లేకుండా పోయిందని వారు తెలిపారు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈరోజు ఆదివారం వచ్చి పంచనామా చేస్తామని తెలిపారు చనిపోయిన గేద విలువ సుమారు 90 వేలు ఉంటుందని రైతు నిరుపేదనైన నన్ను ఆదుకోవాలని రైతు కోరారు

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్స్ అయినా శ్రీ ప్రత్తిగడప సాంబశివ రాజు, తండ్రి: వెంకట రమణ రాజు నివాసం : 9-1-38 గట్టాయిగూడెం, పాల్వంచ, మరియు శ్రీ షేక్ యాకుబ్, తండ్రి: సర్ఫరాజ్ నివాసం: 1-1-122 గడియకట్ట, పాత పాల్వంచ, మరియు శ్రీ ప్రతిగడప వేణుగోపాల రాజు, తండ్రి: లేటు వెంకట రామ రాజు, నివాసం : 9-1-39 గట్టాయిగూడెం, పాల్వంచ, మరియు శ్రీమతి ప్రతిగడప అనసూర్యమ్మ, భర్త: లేటు వెంకట రామ రాజు, నివాసం : 9-139 గట్టాయిగూడెం, పాల్వంచ. వీరికి JC Constructions ది. 07-01-2008 న రిజిస్టేషన్ నెంబర్ 12 /2008 గా రిజిస్ట్రేషన్ చేయ బడి వున్నది. ఈ పార్టనర్షిప్ ఫర్మ్ నందు సివిల్ మెకానికల్ వర్క్స్ చేయడం జరిగింది. పైన తెలిపిన నలుగురు పార్టనర్స్ సమ్మతంతో డిసోలు షన్ డీడ్ ద్వారా ది. 08-02-2025 రద్దు పరుచుకోవడమైనది.

సం-సంకా నర్మద అడ్వకేట్

నోటరీ : 8-1-51 సాయి సూర్య రెసిడెన్సీ వాసవి నగర్, భద్రాచలం.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం విజయవంతం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నందు శనివారం, ఆదివారాలలో భద్రాచలం పోలీసు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. శనివారం భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి.శివనాయక్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు ప్రారంభించగా పలువురు న్యాయవాదులు, పోలీసులు రక్తదానం చేశారు. అదేవిధంగా ఆదివారం ఆటో యూనియన్‌ల జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్, ఆటోల ఓనర్లు, డ్రైవర్‌లు, పలువురు యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్, ఎస్సై వెంకటప్పయ్య, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై పండగ తిరుపతిరావు జ్యూస్ ప్యాకెట్లు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... సికిల్‌సెల్ ఎనీమియా, తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు క్రమంగా శిబిరాలలో నిర్వహిస్తామని, ఈ శిబిరాలలో యువకులు, పలు స్వచ్ఛంద సేవా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. రక్తదానం చేసిన వారిలో తాతి కొండ, అయ్యప్ప, భరత్, షేక్ అర్షద్‌పాషా, మదర్‌థెరిస్సా చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి తదితరులు ఉన్నారు.



# ఏకలవ్య అవసరాల కోసం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిర్మించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ పాఠశాల విద్యుత్ అవసరాల నిమిత్తం సీతారాంపురం గ్రామం వద్ద సబ్ స్టేషన్ నిర్మించి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం లక్ష్మీనగరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్య కార్యకర్తలతో మాట్లాడుతూ ... ఏకలవ్య మోడల్ స్కూల్‌కు విద్యుత్ సరఫరా కోసం దుమ్ముగూడెం సబ్‌స్టేషన్ నుంచి సుమారు 8 కిలోమేటర్ల కొత్త విద్యుత్‌లైన్ ఏర్పాటుకు సుమారు రూ.70లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, 8 కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్ నిర్మించే బదులు సీతారాంపురం గ్రామం వద్దే మరికొన్ని నిధులు కేటాయించి కొత్త సబ్‌స్టేషన్ నిర్మించినట్లు అయితే విద్యుత్ సరఫరాలో నాణ్యతతో పాటు మరో ముగ్గురు లేదా నలుగురు యువతకు ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉంటుందని,



నాణ్యమైన విద్యుత్‌ను పాఠశాలతో పాటు ఆ పరిసర ప్రాంతాల ప్రజలకు విద్యుత్ అందించే అవకాశం ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయమై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రజల ఆకాంక్ష మేరకు సీతారాంపురం గ్రామం వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నటరాజ స్వామి, శిరపు అప్పలరెడ్డి, సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాడ బలిజ సేవా సంఘం ఆవిర్భావ వేడుకలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



వాడ బలిజ సేవా సంఘం 25 సంవత్సరాలు ముగించుకొని 26వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆదివారం దుమ్ముగూడెం మండలంలో ఆవిర్భావ దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండా ఆవిష్కరణ గావించి, గోదావరిలో పడవపై జెండాలతో షికారు కొట్టారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు వెంబడి అర్జున్ రావు, చర్ల మండల అధ్యక్షులు యర్రావుల ప్రేమ్, గౌరవరపు సాంబశివరావు, జిల్లా నాయకులు బొల్లె రాంబాబు ,ఎనగంటి రమేష్, ఎనగంటి మోహన్ రావు, ఎనగటి లక్ష్మణ్, బట్టి కృష్ణార్జునరావ్, ఎనగంటి బోడయ్య, బట్టి వెంకటేష్, ఎనగంటి శ్రీను, ఎనగంటి కన్నయ్య, ఎనగంటి సురేష్, ఎన్నగటి నాగేశ్వరరావు, పశువులేటి వెంకటేశ్వర్లు, ఎనగంటి శ్రీను, ఎనగంటి రాము, పశువులేటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ డ్యాన్స్ క్యాంప్‌లో పాల్గొన్న చిన్నారులకు సర్టిఫికెట్లు ప్రధానం

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండల కేంద్రంలో పీ.ఏ అకాడమీ హైద్రాబాద్ వారిచే 45 రోజులుగా సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ నిర్వహించటం జరిగింది. ఈ డ్యాన్స్ క్యాంప్‌కు చర్ల మండలంలోని చిన్నారులకు 45 రోజులు పూర్తయిన సందర్భంగా అకెడమి ఆదివారం సర్టిఫికెట్‌లు ప్రధానం చేశారు. నిర్వాహకులు నూప ప్రశాంత్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ డాక్టర్ నీలి ప్రకాష్ ,చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ ఇర్ప శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి ,బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కుప్పాల సౌజన్య, మరియు పిల్లల తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






# రేపు కల్పవృక్ష నారసింహా సాలగ్రామ ఆశ్రమంలో పూజలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



ఈ నెల 27న అమావాస్య మరియు శని జయంతిని పురస్కరించుకుని భద్రాద్రి దేవస్థానం సమీపంలో గల గో -గోవింద కల్పవృక్ష నారసింహా సాలగ్రామ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వహకుడు డా.కృష్ణచైతన్య స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మంగళవారం ఉదయం కల్పవృక్ష నారసింహా స్వామి వారికి నవకలశ అభిషేకం, విశేష దర్శనం, శనిమూలమంత్రహోమం, సుదర్శన హోమం, మహాలక్ష్మి హోమం, ఆయుష్య హోమం, మహాపూర్ణాహుతి, సంప్రోక్షణ, తీర్థం వంటి క్రతువులు జరుగునని తెలియజేశారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సంతానం కోరం గరుడ ప్రసాదం వితరణ చేస్తున్నామని అన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శనిశ్వరుడు, కల్పవృక్షనారసింహాస్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలియజేశారు.

# ఘనంగా తాళ్లూరి పంచాక్షరయ్య జన్మదిన వేడుకలు

**బూర్గంపహాడ్, మే 26,ప్రభాతవార్త:**

తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.. కుటుంబసభ్యులు, స్నేహితుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఇరవెండి మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గిరి దర్బార్‌కు సకాలంలో హాజరు కావాలి

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఆర్‌టీఏ కమిషనర్‌కు ఆహ్వానం పలికిన కలెక్టర్

కొత్తగూడెం, మే 25 – ప్రభాతవార్త:



నూతనంగా ఆర్‌టీఏ కమిషనర్ పదవీ బాధ్యతలు చేపట్టిన పీవీ శ్రీనివాసరావు తొలిసారిగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా సింగరేణి అతిథి గృహానికి వచ్చిన ఆర్‌టీఏ కమిషనర్‌కు కలెక్టర్ సాదర స్వాగతం పలికారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆయనకు మొక్కను అందజేసి తన అభినందనలు తెలిపారు.

## మునీర్ అకాల మృతి బాధాకరం: కల్లోజీ శ్రీనివాస్, షఫీ

కొత్తగూడెం టౌన్, మే 25 – ప్రభాతవార్త:

సీనియర్ జర్నలిస్ట్ మునీర్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కల్లోజీ శ్రీనివాస్, ,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సింగరేణి ఉద్యోగిగా, జర్నలిస్టుగా, ఉద్యమకారుడిగా తెలంగాణ సమాజానికి మునీర్ చేసిన సేవలు మరువరానివని తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి, అణగారిన వర్గాల ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు ఎన్నో వార్తలు, వ్యాసాలు రాశారని, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారని వారు వివరించారు. మునీర్ అకాల మృతి జర్నలిస్టు సమాజానికి, సింగరేణి సంస్థకు పూడ్చలేని లోటని కల్లోజీ,,షఫీ చెప్పారు. ఆయన మృతి పట్ల వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బాక్సింగ్ జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించిన యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, మే 25 – ప్రభాతవార్త:



కొత్తగూడెం మంచిర్యాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సీనియర్ బాక్సర్, కోచ్ దుర్గేష్ శిక్షణలో జూనియర్ బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి, జూన్ నెల 4, 5, 6, 7వ తేదీలో జరిగే జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పి.కావ్య, సిల్వర్ మెడల్ సాధించిన సుప్రియ లను జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక, పోటీ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడటం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారు జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావాలని తద్వారా రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల నియామక పరీక్ష..

### - పరిశీలించిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 25 – ప్రభాతవార్త:



ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల నియామక పరీక్ష ఆదివారం కొత్తగూడెంలో ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొత్తం 177 మంది కి 160 మంది మాజీ విఆర్‌ఏలు వీఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లు పరీక్ష హాజరై పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది విధులు నిర్వహించారు.

## బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

లక్ష్మీదేవిపల్లి, మే 25 – ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలం లాలు తండాలో ఈనెల 29.30.31. నా బొడ్రాయి మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ మహోత్సవ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఉత్సవ కమిటీ ఆహ్వానం పలికింది రాందాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో గుడి బడి లేని గ్రామాలు అభివృద్ధికి దూరంలో ఉంటాయని కాబట్టి ప్రతి ఊర్లో గుడి బడి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లాలు నాయక్. మాలోత్ గాంధీ నాయక్ సక్రు నాయక్ మాన్సింగ్ నాయక్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధం

### - రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - కామేపల్లి ఏవో బి.తారా దేవి



కామేపల్లి, మే 25 ప్రభాతవార్త :

రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలను కామే పల్లి మండల పరిధిలోని కామే పల్లి, కొండాయిగూడెం సొసైటీ కార్యాలయాల్లో పంపిణీ చేయ నున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి ఆదివా రం తెలిపారు. కామేపల్లి సొసై టీలో 50 శాతం రాయితీపై జీలుగు విత్తనాలను రైతులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య చేతుల మీదుగా సోమ వారం పంపిణీ చేయడం జరు గుతుందన్నారు. జీలుగులు 200.10 క్వింటాలు, కొండాయి గూడెం సొసైటీలో జీలుగులు 50.10 క్వింటాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు .జనుము 40 కేజీల బ్యాగు రూ. 2150, జీలుగులు 30 కేజీల బ్యాగు రూ.2137.50, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు 50 శాతం రాయితీపై అందుబా టులో ఉన్నాయని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువుల వలన రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. విత్తన మోతాదు 12 నుంచి 15 కిలో లు ఎకరానికి సరిపోతుందని, 40 నుంచి 45 రోజుల దశలో రోటవేటర్ సహాయంతో భూమి లో కలియ దున్నాలని కోరారు. 100 కిలోల సూపర్ కుళ్ళడాని కి వేయాలని, సుమారుగా 30 నుంచి 35 కిలోల నత్రజని ఎక రానికి అందుతుందని సూచిం చారు. తుంగ, గరిక వంటి కలు పు మొక్కలను అడ్డుకుంటుం దని, భూమి కోతను చౌడును నివారిస్తుందని తెలిపారు. జిం గు మాంగనీస్ తదితర సూక్ష్మ పోషకాలను అందిస్తుందని కూడా తెలియజేశారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియో గం సద్వినియోగం చేసుకోవా లని ఆమె కోరారు. వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు రైతులు పాటించాలని కోరారు.



## సీనియర్ జర్నలిస్టు మునీర్ మరణం తెలంగాణ కు తీరని లోటు

### - సింగరేణి సీఎండీ బలరాం

కొత్తగూడెం, మే 25 – ప్రభాతవార్త:



సింగరేణి మాజీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో సింగరేణి విభాగానికి కన్వీనర్ గా, పలు సమాజ హిత ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన మునీర్ మరణం పాత్రికేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరని లోటని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మునీర్ పాత్రికేయుడిగా పనిచేస్తూ, కార్మిక పక్షపాతిగా అనేక సింగరేణి కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారని, చివరి వరకు పాత్రికేయులుగానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## హృద్రోగులకు గొప్ప అవకాశం

### - గుండె వ్యాధులకు కన్సల్టేషన్

### - స్థానికంగానే ఖమ్మంలో ప్రతీ నెల అందుబాటులో

కొత్తగూడెం, మే 25 – ప్రభాతవార్త:



గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి ఒక మంచి అవకాశం ఇది. హైదరాబాద్, ఇతర మహానగరాలకు వెళ్లి గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం ఇప్పుడు మంచి శుభవార్తను తీసుకొచ్చారు. ఎందుకంటే మనం వెళ్లడం కాదు మన చెంతకే హృదయ వైద్య నిపుణులు వస్తున్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీలో ఉన్న యశోద హాస్పిటల్స్‌లో విధులు నిర్వహించే వైద్య నిపుణులు డాక్టర్ జితేందర్ జైన్ ఇప్పుడు ఖమ్మంలో ప్రతీ నెల 2, 4వ బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఖమ్మం వైరా రోడ్‌లోని మానస కాంప్లెక్స్ 1వ ఫ్లోర్, పాత బస్టాండ్ దగ్గర ఉన్న కళ్యాణ జువెలరీస్ పక్కన ఏర్పాటు చేసిన యశోద మెడికల్ సెంటర్‌లో వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారు. కన్సల్టేషన్‌తో పాటు పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు, గుండె దడ, ఆయాసం, ఇతర అన్ని రకాల గుండె జబ్బులు ఉన్న వారు సంప్రదించవచ్చని తెలిపారు. ఈసీజీ, 2డీ ఎకో, ఇతర గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా చేస్తారని చెప్పారు. అపాయింట్‌మెంట్ కోసం 7075152575, 7075703581 నంబర్లకు సంప్రదించాలని సదరు సెంటర్ నిర్వాహకులు సూచించారు.

# దిక్కర కలానికి దక్కిన గౌరవం..!

లక్ష్మీదేవిపల్లి, మే 25 – ప్రభాతవార్త:

మండల కేంద్రమైన లక్ష్మీదేవిపల్లి లో గల ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఐజేయు రాష్ట్ర నాయకులు దిద్దుపూడి రామారావు అధ్యక్షతన నూతనంగా సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పివి శ్రీనివాసరావును ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మే 12న సీనియర్ జర్నలిస్ట్ పీవీ శ్రీనివాస్ తో సహా నలుగురిని రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లుగా నియమించింది, వీరు సమాచార హక్కు (ఆర్టిఐ) చట్టానికి సంబంధించిన అన్ని కేసులను విచారిస్తారు. కొత్తగా నియమితులైన వారిలో పివి నర్సింహారావు సీనియర్ జర్నలిస్ట్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సిపిఆర్ఓ)గా పనిచేసిన అయోధ్య రెడ్డి కూడా ఉన్నారు. ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సభలో సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియామకమైన పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు పత్రికా రంగంలో ఉంటూ నా వంతు కృషిగా భావి భారత పౌరుడిగా సేవలందించానని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ యొక్క మహత్తర అవకాశాన్ని ప్రతి ఒక్కరికి సమాచారాన్ని చేరవేయడంలో నా వంతు విధిగా, కర్తవ్యం గా భావించి ఎల్లవేళలా ప్రజలతో మమేకమై ఉంటానని ఆయన



అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జేవిఎస్ చౌదరి, బిక్కసాని నాగేశ్వరరావు,బి జె పి జీవీకే మనోహర్, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మొహమ్మద్ షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చంద్రా నరసింహారావు, ఐ జె యూ జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ వాహబ్,కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత మాచవరపు కోటేశ్వరరావు, బిక్కసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వేరోస్ విక్టరీ డే ఉత్సవాలు

పాల్వంచ, మే 25 – ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలో నీ శ్రీనివాస కాలనీలో గల గుట్టపైన స్వేరోస్ విక్టరీ డే సందర్భంగా స్వేరోస్ జెండాతో పాటు జాతీయ జెండాను ఆదివారం ఎగరవేశారు. స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి ఆయన మాట్లాడుతూ... మే 25వ తేదీ భారతదేశ చరిత్రలో ముఖ్యమైన ఘట్టం. దళిత బహుజన సమాజం సామాజిక న్యాయ పోరాటంలో ఒక బంగారు ఘట్టం. మాలావత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్ అతి చిన్న వయసులోనే 2014 మే 25 నా ఎవరెస్ట్ ఎక్కిన రోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా స్వేరోస్ విక్టరీ డే జరుపుకుంటాము. అణచివేతకు గురైన సమాజం నుంచి వచ్చిన బాలబాలికలు అసాధ్యాన్ని సుసాధ్యం చేసి గొప్ప సందేశాన్ని ప్రపంచానికి అందించిన రోజు ఈ విక్టరీ డే. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో తన సొంత పుసికత్తుతో సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులను అవకాశాలను కల్పించడం ద్వారా వారు ప్రపంచ రికార్డులు సృష్టించగలరని నిరూపించటానికి ఒక సజీవ ఉదాహరణ. ఈ ఘనత వెనుక ప్రవీణ్ కుమార్ గారి దీక్ష సమాజంలో అవకాశ, సమానత్వం కోసం చేసిన పోరాటం ఉంది.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ టౌన్, మే 25 – ప్రభాతవార్త:





మండలంలోని కనకదుర్గ దేవస్థానం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయింది. తమను చల్లంగా చూడమ్మ అంటూ వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మాస శివరాత్రిని పురస్కరించుకొని పెద్దమ్మతల్లి ఆలయంలో రుద్రహోమం నిర్వహించారు., నంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ముగ్గురు దంపతులు పీటలపై కూర్చొని పూజలు చేశారు. ఆలయ ఈవో రజినికుమారి, ఆలయ పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, శనిగరపు శ్రీనివాస్ దుగ్గిరాల సుధాకర్‌లు పర్యవేక్షించారు.

## - ఆలయానికి ఏసీ బహుకరణ

కనకదుర్గ దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన మోదుగు గోపాలకృష్ణ, హరికృష్ణ, వెంకన్న, సుజాతలు సుమారు రూ.38 వేలు విలువ చేసే ఏసీని అందజేశారు. ఆలయ ఈవో, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## - ఈనెల 29వ తేదీన కానుకల హుండీల లెక్కింపు

కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీని ఈ నెల 29వ తేదీన లెక్కించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు ఆలయ ఆవరణలో ఈ లెక్కింపు ఉంటుందని చెప్పారు. వచ్చేనెల 2వ తేదీన దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు రూ.2 వేలు చెల్లించి టెండర్ దాఖలు చేసుకోవాలని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌ను సన్మానించిన పానిశెట్టి

పాల్వంచ టౌన్, మే 25 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన శిజు శ్రీనివాస్ రావు గారు తొలి సారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసి భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ని దర్శించుకొని తిరుగు ప్రయాణం లో పాల్వంచ దమ్మపేట సెంటర్ ఆగిన సందర్భంగా ఒక చిరు సన్మానం చేసిన పానిశెట్టి వెంకటేశ్వర్లు విద్యార్థి నాయకుడి నుండి అనేక ప్రముఖ టీవీ చానల్స్ పని చేసి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ గా నియమితులైనారు ముఖ్యంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో చాల చురుకైన పాత్ర పోషించారు రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అనేక రకాల సహాయం చేసిన వ్యక్తి శిజు శ్రీనివాస్ రావు ఈ కార్యక్రమంలో గుగులోత్ శంకర్ ,మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, కాకటి



సీతారాములు, రాం రెడ్డి, గుండు రాజు, భట్టు అశోక్, రేకల ప్రభాకర్ , దొడ్డ రాంబాబు, కేసరి రవి, కిట్టు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో శిక్షణలో క్రీడాకారుల ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి, మే 25 – ప్రభాతవార్త:



తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఏ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన కలర్ బెల్ట్ టెస్టులో 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ యండి మక్బూల్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ యండి సమీయుద్దీన్ భద్రాద్రి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎల్ రమేష్ కుమార్, జాయింట్ సెక్రెటరీలు మల్లేశ్వరరావు వెంకటరమణ ట్రెజరర్ ఎస్ కే యాకుబ్ పాషా యండి మిరవాలి పాషా ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి రవి కిరణ్ పాల్గొన్నారు. అంతేకాకుండా జిల్లా యువజన క్రీడ కార్యాలయము వారు నిర్వహించు ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంపులో ఒక్క ఆర్కె తైక్వాండో వారు చేపట్టిన క్యాంపు లో 102 మంది విద్యార్థులు పాల్గొనడం గమనార్హం. విద్యార్థులని డివైస్ ఓ పరంధామ రెడ్డి గారు కోచులని విద్యార్థులని అభినందించారు. ఒలంపిక్ క్రీడ అయిన ఈ తైక్వాండో జిల్లాలో మరింత ముందుకు వెళ్ళుటకు తామంతా ఎప్పటికీ కృషి చేస్తామని తెలియజేశారు.

# భద్రాద్రి మీసేవ నిర్వాహకుల నూతన కమిటీ ఏర్పాటు...

పాల్వంచ టౌన్, మే 25 – ప్రభాతవార్త:

ఈ రోజు పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ లో జరిగిన మీసేవ నిర్వాహకుల ఆత్మీయ సమ్మేళనానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అందరూ మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు. అందులో భాగంగా భద్రాద్రి జిల్లా తెలంగాణ మీసేవ ఫెడరేషన్ నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాగా ఈ కార్యక్రమానికి తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, రాష్ట్ర మీసేవ నాయకులు పాల్గొన్నారు. వీరితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా మీసేవ నాయకులు కూడా హాజరయ్యారు. తెలంగాణ మీసేవ ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా కమిటీకి ప్రెసిడెంట్‌గా కె. నరేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా భూక్యా రంజిత్ నాయక్, వెలమ రాజేందర్ జనరల్ సెక్రటరీగా బెల్లంకొండ రామారావు ట్రెజరర్‌గా మీసేవ ప్రసాద్



తదితర నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గుండెపోటుకు గుర్త్తె.. కాంగ్రెస్ నాయకుడు ధారా బాలరాజు మృతి

**- నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం**
**మల్లు భట్టి విక్రమార్క, నందిని**
**- ఆత్కూర్‌లో విషాద ఛాయలు**





**మధిర మే 25 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు(52) ఆదివారం ఉదయం గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. మార్నింగ్ వాక్ కు వెళ్లి వచ్చిన తర్వాత అస్వస్థతకు గురైన ఆయన తన కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై ఆసుపత్రికి వెళ్తున్న క్రమంలో ఒకసారి గా కుప్పకూలిపోయాడు. హుటాహుటిన స్థానికులు మధిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ఆత్కూరు గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యునిగా జీవన ప్రస్తానాన్ని ప్రారంభించి కొనసాగించిన దారా బాలరాజు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. తొలుత మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈయన. ఆ తర్వాత 2009 నుండి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పదవి చేపట్టిన ఎస్సి సెల్ మండల బాధ్యతలు నేటి వరకు ఆయనే కొనసాగిస్తుండడం తెలిసిందే , డిప్యూటీ సీఎం అనుచరునిగా కోట్ల రూపాయల నిధులతో ఆత్కూరు గ్రామ అభివృద్ధిలో, పార్టీ విస్తరణలో ప్రజా సంక్షేమ పథకాల అమలులో నాయకునిగా ప్రజల మధ్య ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నారు. మధిర మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో తాను పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులలో ఒకనిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. దారా బాలరాజు మృతి చెందాడన్న వార్త కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆత్కూరు గ్రామంలో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు నింపాయి. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన డిప్యూటీ సీఎం దంపతులు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆకస్మిక మృతి విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హుటాహుటిన హైదరాబాద్ నుండి మధిరకు చేరుకుని తన అనుచరుడి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భట్టి విక్రమార్క దంపతులు ఆయన పార్థివ దేహం వద్దకు చేరుకోగానే విగత జీవిగా ఉన్న తన అనుచరున్ని చూసి డిప్యూటీ సీఎం కళ్ళు చమర్చాయి. ఇంతసేపు మౌనంతో నివాళులర్పించిన ఆయన బాలరాజు కుటుంబ సభ్యులను తానున్నానని భరోసా ఇస్తూ ఓదార్చారు. భట్టి విక్రమార్క వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంతాపం:

దారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఎం, టిఆర్ఎస్ ,బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల కమిటీ బాధ్యులు సూరంశెట్టి కిషోర్ , వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు వంశీ, మాజీ జెడ్పీటిసి సూరం శెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు,పాటిబండ్లసత్యంబాబు, శ్రీలంక రెడ్డి,అద్దంకి రవి, మల్లాది వాసు, రంగా హనుమంతరావు, కర్నాటి రామారావు మైలవరపు చక్రి, డా.రాంబాబు, మొండితోక సుధాకర్ రావు, లతో పాటు పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# బరిలో ఆ " ముగ్గురు"

**-ఆధిష్టాన ఆశిస్సులు ఎవరికి దక్కేనో..?**
**-పొదెం, తెల్లం సపోర్టు ఉంటే అధ్యక్ష పదవి సునాయాశం..**
**-యువతకే ప్రాధాన్యం**
**-రసవత్తరంగా మారిన మండల కాంగ్రెస్ అధ్యక్ష పోటీ**



అలవాల బాలు



మేడిచర్ల వీరకుమార్

**చర్ల , మే 25, ( ప్రభాతవార్త ):**

కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చెయ్యడం పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే వారికి పదవులు ఇవ్వాలని అందులో యువతకే తొలి ప్రాధాన్యత అని ప్రకటించారు పార్టీ అధిష్టానం. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పటికీ కాంగ్రెస్ జెండానే నమ్ముకొని ఉన్న నాయకులకు, యువతకు పార్టీ పదవుల్లో నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇస్తామని అధికార దాహంతో పార్టీ మారిన వ్యక్తులకు ఎటువంటి పదవులు దక్కవని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ పేర్కొన్న విషయం తెలిసిందే.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీలో పదవుల కోసం నువ్వా నీనా అన్న రీతిలో పోటీతత్వం పెరిగింది.

ఇక చర్ల మండల విషయానికి వస్తే మండల కాంగ్రెస్ అద్యక్ష పదవి కోసం తీవ్రపోటీ నెలకొంది.అద్యక్ష బరిలో 11 మంది నిలిచినప్పటికి ముగ్గురు మద్య తీవ్రపోటీ నెలకొనే అవకాశం ఉంది.ఈ దఫా అద్యక్ష బరిలో యువరత్తం ఊపుమీద కనిపిస్తుంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అద్యక్ష పదవి చేపట్టాలని కోరిక అందరిలో కనిపిస్తుంది. కానీ బరిలో మేడిచర్ల వీరకుమార్, చీమకుర్తి వీరభద్రం, అలవాల బాలుల మద్య తీవ్రపోటీ నెలకొంది. మండల అద్యక్ష ఎన్నికకు పరిశీలకులుగా వచ్చిన శ్రావణ్ కుమార్ రెడ్డి, ప్రమోద్ కుమార్ లకు దరఖాస్తు సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమకుర్తి వీర భద్రం, గుండెపూడి భాస్కర్ రావు, విజయ్ భాస్కర్ రెడ్డి, సాల్మన్ రాజు, సోడి చలపతి, రుంజా రాజా, మైపా జోగారావు లు ఉన్నారు.కాగా వీరిలో ఒకరు పదేళ్లకు పైగా మండల అద్యక్ష పదవి అనుభవించిన వారు కాగా మరో ఇద్దరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు. పార్టీ వీరి వయస్సును పరిగణంలోకి ఏజ్ రిత్యా పదవి దక్కే అవకాశం లేదు. వయస్సు పక్కన పెడితే భద్రం బరిలో నిలిచే అవకాశం ఉంది.మిగిలిన నలుగురిలో ఇద్దరు పార్టీలో సీనియర్లగా ఉన్నా వారిని పరిగణంలోకి తీసుకునే అవకాశం పెద్దగా కనిపించడంలేదు.మరో ఇద్దరు సోడి చలపతి, సాల్మన్ వీరిలో ఒకరిని పార్టీ పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. కాగా మరోవైపు కులాల వారీగా పరిశీలిస్తే బరిలో నిలిచిన 11 మందిలో కాపు సామాజిక వర్గానికి చెందిన ఐదుగురు వ్యక్తులు ఎస్సీ సామాజిక వర్గం నుండి ముగ్గురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒకరు మరొకరు బ్రాహ్మిణ్ ఎస్టీ కులానికి చెందిన వ్యక్తి.కాపు సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు యువకుల మద్య అద్యక్ష పీఠం పై నువ్వా నీనా అన్న రాజకీయం రసవత్తరంగా మారింది. పిసిసి సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్ వర్గంగా చెప్పుకుంటున్న విజయ్ కుమార్ నాయుడు, సాల్మన్, సోడి చలపతి ముగ్గురిలో ఒకరికి పదవి ఇప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే ఈ ముగ్గరికీ ప్రత్యక్షంగా భరోసా ఇచ్చినట్లు కనిపించిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. ఉప ముఖ్యమంత్రికి వీరవిధేయుడుగా ఉంటున్న ఆయన దృష్టి పెడితే పదవి రావడం పెద్ద కష్టం కాదన్నది అనుచరుల ఆలోచన.మేడిచర్ల వీరకుమార్, అలవాల బాలు, చీమకుర్తి వీరభద్రంకు మండల నాయకుల సపోర్టు కొంత ఉంది. ఎంఎల్ఏ వెంకట్రావు, డిసిసి అద్యక్షుడు పొదెం వీరయ్య ప్రసన్నం చేసుకునేందుకు తెరచాటు ప్రయత్నాలు ముమ్మరం చేసారు.ఇలా ఎవరికీ వారే మండల కాంగ్రెస్ అద్యక్ష పదవి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాగా ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో పదవి కోసం దరఖాస్తులు స్వీకరించినా స్థానిక ఎంఎల్ఏ, డిసిసి అధ్యక్షుడు ఆశిస్సులు ఉన్న వారికే పదవులు వరిస్తాయి..ఈ ధఫా మండల కాంగ్రెస్ అద్యక్ష పీఠం బరిలో కాపు సామాజిక వర్గానికి పదవి కట్టబెట్టే అవకాశం మెండుగా ఉంది..అయితే ఆ ఇద్దరిలో ఒకరినే పదవి వరిస్తుంది. వయస్సు పరిశీలనలోకి తీసుకోకపోతే సీనియర్ నాయకుడిగా ఉన్న భద్రంకు పదవి దక్కినా ఆశ్చర్య పోనవసరం లేదు.ఈ వ్యవహారంపై కొద్దిరోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




# ఆపదలో స్నేహితులకు ఆర్థిక చేయూత



**ముదిగొండ ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బాణాపురం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 20056 వ సంవత్సరానికి సంబంధించిన వారంతా కలిసి తమతోపాటు చదువుకున్నటువంటి స్నేహితులు ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహాయం చేయాలనుకున్నారు అనుకున్న వెంటనే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టువంటి వారి స్నేహితులు వేముల వెంకటేష్ మరియు కర్నే ఉదయ్ ల ఇంటికి వెళ్లి రెండు నెలలకు సరిపోను బియ్యం, పప్పు సుమారు 13 వేల రూపాయల నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో బెందు లక్ష్మణ్, దీకొండ వెంకటేష్, చింతకాయల వీరబాబు, మరికంటి నాగేశ్వరరావు, శనగల రఘు, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదుమూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**చింతకాని ప్రభాతవార్త మే 25:**

మండల పరిధిలో కోదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ లో 1995 96 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నామనీ విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులందరినీ ఆహ్వానించి వారికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గిరిధర్ రెడ్డి, మాధవరావు, మాట్లాడుతూ చిన్నతనంలో ఎవరైతే ఉపాధ్యాయులు మాట విని క్రమశిక్షణతో ఉన్నారో అలాంటివారు అందరూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని, ఆనాడు చెప్పిన మాటలే ఈనాడు ఈ పూర్వ విద్యార్థులను చూస్తుంటే గుర్తొస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు గురువులను గౌరవించిన ఏ ఒక్క విద్యార్థి కూడా పక్కదారి పట్టలేదని, ప్రతి ఒక్క విద్యార్థి వారు స్థాయిలో స్థిరపడి ప్రభుత్వ ఉద్యోగాలలో, ప్రైవేటు ఉద్యోగాలలో, వ్యవసాయ రంగాలలో, వ్యాపారాలలో, ఇలా చెప్పుకుంటూ పోతే ఎవరు స్థాయిలో వారు స్థిరపడి ఉన్నారని, వారందరూ ఇలాంటి గొప్ప స్థాయి లో ఉండటానికి కారణం ఆనాడు మేము నేర్పిన విద్య బుద్ధులేనని మేం భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమణ, అన్నపూర్ణ,విద్యార్థులు చిట్టి మోదు రాంబాబు, మురళి, రావూరి సైదా బాబు, పరిభూషణాచారి, లావణ్య,, అరుణ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం..

**- తెలంగాణ ఆర్టిఐ కమిషనర్: పి. వి శ్రీనివాస్.**



**కొత్తగూడెం, మే 25 – ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధంలా పనిచేస్తుందని దీనిని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలంగాణ ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టులు మరియు ఆత్మీయుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ పౌర సన్మాన సభకు పివి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పీవీ శ్రీనివాస్ మాట్లాడుతూ... పేపర్ బాయ్ స్థాయి నుంచి ఈరోజు తెలంగాణ సమాచార హక్కు కమిషనర్ గా సాగిన సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రస్తావించారు . ఎన్నో సమస్యలతో ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో 50 జనాభా నేటికీ ఉన్నారనేది వాస్తవం అని అన్నారు . సామాన్యుడి గళానికి దక్కిన గౌరవమే ఈ సమాచార శాఖ ఆర్టిఐ కమిషనర్ పదవి అని సామాన్యుడు నుంచి సమస్యలు తీరే వరకు జవాబుదారీగా ఉంటూ ప్రజలందరికీ అందుబాటులో సమాచార హక్కు చట్టాన్ని తీసుకువస్తానని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో సమాచార హక్కు చట్ట కమిషనర్ గా ఇచ్చిన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి పేరు తీసుకువస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాస్ సతీమణి సృజన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి నేడు ఆర్టిఐ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉంది అంటూనే కుటుంబ బాధ్యతలకు సమయం కేటాయించలేదేమో అనిపిస్తుందని అన్నారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీనివాస్ గారిపై ఉన్న నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి జవాబుదారీగా ఉంటారని నమ్మకం ఉందని ఉద్యమం నేపథ్యం కలిగిన శ్రీనివాస్ గారు పదవికి వన్నె తీసుకొస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ సహచరుడిగా శ్రీనివాస్ అంతరంగాన్ని తెలియజేస్తూ ఆ చల్లని సముద్ర గర్భం అంటూ సృజన పాడిన పాట సభికులందరినీ ఉత్సాహపరిచింది. ఈ సందర్భంగా ప్రముఖ విద్యాసంస్థల అధినేతలు, వ్యాపారస్తులు జర్నలిస్టులు ఇతర వర్గాల ప్రజలు పివి శ్రీనివాస్ ఆత్మీయులు ఈ ఆత్మీయ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిషనర్ గా తెలంగాణ రాష్ట్రంలో సరైన వ్యక్తికి ఉద్యమ నాయకుడికి దక్కిన గౌరవం అని అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పీవీ శ్రీనివాస్ పేరు తెలియని వారు లేదంటే అతిశయోక్తి కాదని మాట్లాడారు. అటు కేసీఆర్ హయాంలో అలుపెరుగని పోరాట ధీరుడుగా ఒకపక్క నికార్సైన జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూనే తెలంగాణ ఉద్యమానికి తిరుగులేని పాత్ర పోషించారు.. ఐజెయు జాతీయ నాయకులు దుద్దుకూరి రామారావు అధ్యక్షత వహించి పీవీ శ్రీనివాస్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. టియుడబ్ల్యూజే ఐ జే యు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబం నుంచి వచ్చిన పీవీ శ్రీనివాస్ భద్రాద్రి రామయ్యనే ఎవడబ్బ సొమ్మనీ కులుకుతూ తిరిగేవు రామచంద్ర అంటూ ఎదిరించి మాట్లాడిన కంచర్ల గోపన్నలా సమాజం కోసం పోరాటం చేశారని ధిక్కరించిన స్వరానికి దక్కిన గౌరవమే ఆర్టిఐ కమిషనర్ పదవి అని అన్నారు. టీజేఎఫ్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలిచిన వ్యక్తికి సరైన గౌరవం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, కోనేరు చిన్ని, సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండా శ్రీనివాస్, టీబీజీకేఎస్ మాజీ అధ్యక్షులు ఆకునూరి కనకరాజు, మధువన్ వ్యాపార సంస్థల అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, బిజెపి నాయకులు జీవీకే మనోహర్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల రామనాథం, సీనియర్ నాయకులు మేరెడ్డి జనార్దన్ రెడ్డి, విద్యాసంస్థల అధినేతలు జేవిఎస్ చౌదరి, మాచవరపు కోటేశ్వరరావు, చైతన్య కృష్ణ, భరత్, సింగరేణి ఎస్సీ సెల్ నాయకులు అంతటి నాగేశ్వరరావు, సింగరేణి లైసన్ ఆఫీసర్ కలువల చంద్రశేఖర్, రుద్రంపూర్ జేఏసీ నాయకులు యాకయ్య, అనుదీప్, పొగరు రాజశేఖర్, బండి రాజు గౌడ్ , కోదాడ శ్రీనివాసరావు, జర్నలిస్టు సంఘాల నాయకులు చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవి, ఏర్పుల సుధాకర్ రావు, ఎర్రా ఈశ్వర్, సీనియర్ పాత్రికేయులు ఎండి వాహబ్, గుణ సురేష్ ,లక్కీ లక్ష్మణ్, అశోక్, వీరు నాయక్, క్రాంతి కుమార్, నాగేశ్వరరావు, కోలా కుమార్, జంపన్న, మురళి, పురం శ్రీనివాస్, జాన్సన్ బాబు, భూపేష్, చాందు రత్న కుమార్ , లక్ష్మణరావు, పురుషోత్తం, కంచు శ్రీను, వినోద్, రామారావు, గీత మధు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు వెండి పళ్ళెం వితరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఆదివారం భీమవరంకు చెందిన భాస్కరరావు, లక్ష్మీపద్మావతి దంపతులు వెండి పళ్ళెంను బహుకరించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ పళ్ళెంను దేవస్థాన పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహింపజేయగా, దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. వెండి పళ్ళెం బరువు 460 గ్రాములు, దీని విలువ రూ.43,700లుగా తెలియజేశారు.

## గత సంవత్సరం వరదల ఆనవాళ్ళు నేటికీ అలానే

**పెనుబల్లి, ప్రభాతవార్త,మే25:** గత వర్షాకాలం కురిసిన అధిక వర్షాలు తుఫాన్ వలన దెబ్బతిన్న రోడ్లు, అనేక చోట్ల దెబ్బతిన్న అంతర్గత రహదారుల ను మళ్ళీ వర్షాకాలం ప్రారంభమవుతున్న నేటి వరకు వాటి వంక చూడని ఇరిగేషన్ మరియు అర్ బి అధికారులు. మండల పరిధిలోని లంకాసాగర్ నుండి తిరువూరు వెళ్ళే దారిలోని కందిమళ్ళ వారి బంజర గ్రామం వద్ద ప్రధాన రహదారి సగం రోడ్ కొట్టుకుపోయి రోడ్ ప్రమాదకరం గా ఉండబట్టి సంవత్సరం గడుస్తున్నా నేటికీ పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదే విధముగా మండలం లోని అనేక చెరువుల కట్టలు కూడా ప్రమాధకరముగా పొంగి పొర్లడం జరిగింది. నాడు తెగి పోతాయి అనుకున్న అనేక చెరువుల కట్టలను పటిష్ఠం చేయ్యాల్సి ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం వాటివంక కన్నెత్తి కూడా చూడటం లేదు.గత



సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకా అధిక వర్షాలు పడతాయి అని ఒక ప్రక్కన వాతావరణ శాఖ హెచ్చరిస్తునప్పటికీ మొద్దు నిద్రలోనే సంబంధిత శాఖలు ఉండటం పై ప్రజలు రైతాంగం అసహనం వ్యక్తం చేస్తున్నారు.అధిక వర్షాలు పడితే అనేక చెరువుల కుంటల పరిస్థితి ప్రశ్నార్థకమే. ఇప్పటికైనా అధికార యంత్రాంగం వ్యవసాయ సీజన్ ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకొని గండ్లుపడ్డ రహదారులను, ప్రమాదకర స్థితిలో ఉన్న చెరువు కట్టల మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని తమను ఆదుకోవాలని ప్రజలు,రైతులు కోరుతున్నారు.

# రైతులను నిలువెత్తున ముంచిన కొత్త రకం 1638 విత్తనం

**-100 కేజీలు బస్తా ధాన్యం ఆడితే 58 కేజీలువస్తున్న వైనం**

**-ధాన్యం తీసుకోవటానికి కొర్రీలు పెట్టిన రైస్ మిల్లర్లు**

**-వరంగల్, నల్గొండ జిల్లాలకు పంపిన ధాన్యం**



**సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త :** ప్రభుత్వం సన్నాలకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో రైతులు ఆశించి కొత్తరకం కేఎన్ఎం కరీంనగర్ 1638 విత్తనం సన్నాలు సాగు చేసిన రైతాంగానికి దిగుబడులు అనంతరం దాన్యంలో క్వాలిటీ లేకపోయేటప్పుడికి రైతులు ఆశలు అడియాసలయ్యాయి.

కొత్తగా మార్కెట్లోకి వచ్చిన 16 38 వరి వంగడం దిగుబడులతో పాటు తక్కువ కాలవ్యవధిలో పంట చేతికి వస్తదని రైతులు రబి సీజన్లో వేసిన ఈ విత్తనం వల్ల రైతులకి ఇబ్బంది తప్పలేదు. ఈ వరి వంగడం 125 రోజులకే పంట చేతికి వచ్చినప్పటికీ దిగుబడి బాగానే ఉన్నప్పటికీ క్వాలిటీ లేకపోయేటప్పుడికి ఈ ధాన్యాన్ని రైస్ మిల్లర్లో కొనటానికి ముందుకు రాలేక జంకు తున్నారు. ప్రభుత్వం సన్న రకం దాన్యం కింటాకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తామని ప్రకటించడంతో ప్రతి ఏట రైతులు వేసే రకాన్ని పక్కనపెట్టి ఈ 1638 కేఎన్ఎమ్ కరీంనగర్ విత్తనాన్ని రైతులు కొనుగోలు చేసి పండించిన పంట మిల్లర్లు తీసుకెళ్లక కళ్ళల్లో ఉండటంతో దారుణంగా ఇబ్బందులకు గురయ్యారు. ఓవైపు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు దగ్గర ఈ సన్న రకం ధాన్యం కొనుగోలు చేయడానికి 100 కేజీల బస్తా ఆడిస్తే కేవలం 58 కేజీలు ధాన్యం రావడంతో ప్రభుత్వానికి సిఎంఆర్ రైస్ 67 కేజీలు ఇవ్వాల్సి ఉండగా మిగతా 9 కేజీలు ఎవరు నష్టపోతారని మిల్లర్లు ఈ ధాన్యాన్ని తీసుకోవటానికి నిరాకరించారు. దీంతో సత్తుపల్లి నియోజకవర్గంలో ఎక్కువగా ఏం సూరు పెనుబల్లి కల్లూరు తల్లాడ మండలాల్లో రైతాంగం ఈ విత్తనాన్ని పండించి రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. తేమ శాతం 17 ఉండాల్సింది ఎండబెట్టినప్పటికీ ఈ ధాన్యం ఎండకి ఎండి 10 శాతం 9 రావటంతో వీటిని మిల్లు లో ఆడిస్తే నూక రావటం వల్ల మిల్లర్లు తీసుకోవటానికి ఎవరో ముందుకు రాలేక పోయారు. ఇప్పటికే కేంద్రాల్లో కాటా ఏసీ 20 రోజులు పైగా అయినప్పటికీ ధాన్యం మిల్లర్లో తీసుకెళ్లకపోయేటప్పటికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మార్కెట్లోకి సహజంగా కొత్త వరి వంగడం వచ్చినప్పటికీ దీన్ని ప్రయోగాత్మకంగా కొంత సాగు చేసిన తర్వాత ఫలితాలను బట్టి రైతాంగానికి అందించాల్సి ఉండాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఈ వ్యవహారంలో ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవటంతో రైతులు ఇష్టానుసారంగా ఈ 1638 వరివంగడాన్ని సాగు చేసి ఇబ్బందులకు గురయ్యారని ఆ శాఖ తీరుపై విమర్శలు లేకపోలేదు. కొనుగోలు కేంద్రాల్లో కాటాలు వేసి 20 రోజులుగా ఉన్న ధాన్యాన్ని పక్క జిల్లాలైన నలగొండ వరంగల్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. వాస్తవంగా ధాన్యం అమ్మిన నాలుగు రోజుల్లో రైతు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తూ ఉండేది, నేడు 20 రోజులైనా ఈ ధాన్యానికి డబ్బులు రాక రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.

**-ఏడిఏ వివరణ...**

మార్కెట్లోకి కొత్తగా వచ్చిన 16 38 వరి వంగడం విత్తనం సాగు చేసిపండించిన రైతాంగం ఇబ్బందులు పడ్డారని సత్తుపల్లి ఏడిఏ శ్రీనివాసరెడ్డి దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లగా ఈ విత్తనం దిగుబడి బాగానే ఉన్నప్పటికీ క్వాలిటీ లేకపోయేటప్పటికి ఎఫ్సీఐకి 67 కేజీలు ఇవ్వాల్సి ఉండగా నూక శాతం ఎక్కువ ఉండటం వల్ల మిల్లర్లు ముందుకు రాలేకపోయారని ఆయన అన్నారు. సహజంగా రబీ సీజన్లో 1010 రకం విత్తనం సాగు చేస్తే ఆ ధాన్యాన్ని మిల్లర్లు కొనేవారని ఖరీఫ్ సీజన్లో వేయాల్సిన 1638 ఈ విత్తనం ఈ సీజన్లో పండించడం వల్ల రైతులకు కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవమేనని ఏడిఏ శ్రీనివాసరెడ్డి అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని చేపట్టడం వలన ఏ సీజన్లో ఏ ఏ భూమిలో ఏ పంటలు వేయాలి తదితర అన్ని విషయాలు రైతులకు వివరించే కార్యక్రమాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



ఏడిఏ శ్రీనివాసరెడ్డి

# అద్భుతాల మేరీ మాత ఉత్సవాలు ప్రారంభం

ఖమ్మం కల్చరల్ మే25 ప్రభాతవార్త:



పాలేరు లోని అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో ఆదివారం అద్భుతాల మేరీ మాత ఉత్సవాలు వేడుకగా ప్రారంభమయ్యాయి. పాలేరు పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంటోనీ పర్యవేక్షణలో ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం మేత్రాసనం కోశాధికారి రెవరెండ్ ఫాదర్ సురేపల్లి ఐజాక్ పతాకావిష్కరణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. తొలుత మేరీమాత స్వరూపానికి పుష్ప మాలలు వేసి ఫాదర్ సూరేపల్లి ఐజాక్ ఉత్సవాల్లో దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ సూరేపల్లి ఐజాక్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76



అడుగుల మేరీ మాత స్వరూపాన్ని పాలేరులో ఏర్పాటు చేయడం జిల్లా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప చేసిందని తెలిపారు. మేరీ మాత స్వరూపాన్ని భక్తులు తమ హృదయాలలో ప్రతిష్టింప చేసుకొని మరియ తల్లి దీవెనలు పొందాలని కోరారు. ఏసుప్రభు నందు విశ్వాసం ఉంచిన వారికి దేవుని అద్భుత కార్యాలు సొంతం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొమ్ము అంటోనీ, ఫాదర్ జోసెఫ్ కొమరెల్లి, ఫాదర్ లుకాస్, ఆధ్యాత్మిక గీతాల బృందం ఇంచార్జ్ కొమ్ము ప్రసాద్, మత గురువులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విశ్వాసులు పెద్ద సంఖ్యలో ఈ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ నెల 30 వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని 28 వ తేదీన మేరీమాత స్వరూపం ఊరేగింపు , ఈనెల 30 వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ చే దివ్య బలి పూజ నిర్వహించడం జరుగుతుందని పాలేరు పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంటోనీ తెలిపారు.



# రాష్ట్రస్థాయి సాహితీ సమీక్ష పోటీల్లో మంత్రి ప్రగడకు ప్రథమ బహుమతి

ఖమ్మం కల్చరల్ మే 25 ప్రభాతవార్త:

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సాహితీ సమీక్ష పోటీల్లో ప్రథమ బహుమతి లభించింది. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆదివారం జరిగిన పురస్కారాల ప్రధానోత్సవంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడాల హరికృష్ణ, ఐఎఎస్ అధికారిని శ్రీజన , మాజీ సీనియర్ ఐఎఎస్ అధికారి పార్థసారథి, ప్రముఖ సాహితీవేత్త అయినంపూడి శ్రీలక్ష్మి చేతుల మీదుగా మంత్రి ప్రగడ శ్రీనివాసరావు ప్రథమ బహుమతి అందుకున్నారు. క్యాన్సర్ మహమ్మారితో బాధపడుతున్న సాహితీవేత్త ఐనంపూడి శ్రీలక్ష్మి క్యాన్సర్ పై రాసిన మోనోలాగ్ ఆఫ్ ఏ వూండెడ్ హార్ట్ సుదీర్ఘ కవితకు సమీక్ష పోటీలు నిర్వహించగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మంది సుప్రసిద్ధ సాహితీవేత్తలు పాల్గొనగా మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు ప్రథమ బహుమతి లభించింది. గతంలో వైజాగ్ సాహితీ సంస్థ నిర్వహించిన కథల పోటీల్లో మంత్రి ప్రగడ రాసిన మట్టే మనిషి కథకు రెండు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన కథల పోటీల్లో మంత్రి ప్రగడ రాసిన




సమిధ కథకు బహుమతి లభించింది. మంత్రి ప్రగడ శ్రీనివాసరావు కథా రచయితగా, కవితల రచయితగా , సన్మాన పత్రాల రచయితగా , సాహితీ వేదికల నిర్వాకునిగా , సాహితీ రచనల సమీక్షకునిగా, ఉపాధ్యాయుడిగా, వ్యాఖ్యాతగా రాణిస్తున్నారు. సినీ కథల రచయితగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న మంత్రి ప్రగడ శ్రీనివాసరావును జిల్లాకు చెందిన సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

# రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లు విరివిగా దర్శించు కున్నారు. దేవస్థాణం ఆవరణం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.




## కమనీయం ... రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మ యత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.






## కవి రమేష్ కు లెజెండ్ అవార్డ్

ఖమ్మం కల్చరల్ మే 25 ప్రభాతవార్త:



ఖమ్మం కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు,ప్రముఖ కవి కటుకోఝ్వల రమేష్ లెజెండ్ అవార్డ్ అందుకున్నారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన సభలో ఈ అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు.కార్యక్రమంలో ఎసిపి కమ్మరపల్లి కిరణ్,సంస్థ అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్,తెలంగాణ తల్లి రూప శిల్పి బివిఆర్ చారి.కవి పుష్పగిరి తదితరులు రమేష్ ను ఘనంగా సన్మానించారు. రమేష్ రాష్ట్రస్థాయి లెజెండ్ అవార్డ్ అందుకోవటం పట్ల ఉపాధ్యాయులు, తెలంగాణ సాహితి హర్షం వ్యక్తం చేసింది.

## ఖమ్మం బాల సాహితీ వేత్తలకు విశిష్ట సత్కారం

ఖమ్మం కల్చరల్ మే 25 ప్రభాతవార్త:



తెలంగాణ సరస్వత పరిషత్తు 82వ స్థాపన దినోత్సవ సందర్భంగా శాంతా వసంత ట్రస్ట్ వారి సౌజన్యంతో ఖమ్మం జిల్లాకు చెందిన బాల సాహితీ వేత్త లు,ఉపాధ్యాయులు సాహిత్య విశిష్ట సత్కారాన్ని తెలంగాణ సారస్వత పరిషత్తు హైద్రాబాద్ ప్రాంగణంలో పొందారు. గత ఇరవై ఏళ్లుగా పిల్లల్లో కథా కవితా రచనలు చేయిస్తూ,,, స్వయంగా సాహితీ సృజన చేస్తూ పుస్తకాలు ప్రచురిస్తున్న వారి కృషిని గుర్తించి ఖమ్మం వాస్తవ్యులు అప్పల నరసింహపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల సాహితీ వేత్త కన్నెగంటి వెంకటయ్య ,దాట్ల ప్రధానోపాధ్యాయులు బాల సాహితీ వేత్త కొమ్మవరపు కృష్ణయ్య, మోమి నాన్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రముఖ బాలసాహితీ వేత్త సయ్యద్ షఫీ, పాపకొల్లు ఉన్నత పాఠశాలకు చెందిన ఉరిమళ్ళ సునందలను తెలంగాణ సారస్వత పరిషత్తు కార్యదర్శి జుర్రు చెన్నయ్య, అద్యక్షులు ఎల్లూరి శివారెడ్డి, శాంతా వసంత ట్రస్టు చైర్మన్ పద్మభూషణ్ డా. వరప్రసాద రెడ్డి చేతుల మీదుగా ప్రముఖ బాల సాహితీ వేత్తలు డా.పత్తిపాక మోహన్, గరిపల్లి అశోక్ ఆధ్వర్యంలో నగదు, మె మెంటో శాలువా లతో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బాలసాహిత్య వేదిక, తెలుగు ఫోరం మిత్రులు , సాహితీ కారులు హర్షం వ్యక్తం చేశారు.

## అలరించిన గాన మాధురి

ఖమ్మం కల్చరల్ మే 25 ప్రభాతవార్త:



ఎస్కే అంజాద్ పాషా కల్చరర్ అసోసియేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భక్త రామదాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన గాన మాధురి ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో తెలుగు హిందీ పాటలను ఆలపించారు ఆకుల గణపతి రాజు, జనార్దన్ రావు, ఎండి జాఫర్ , ప్రకాష్ , మాలతి నాయుడు ,ఝాన్సీ, కీర్తన ఆలపించి ఆకట్టుకున్నారు.

# ఘనంగా స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం

**- గురువులను సత్కరించిన నాటి విద్యార్థులు**

పినపాక ప్రభాతవార్త, మే 25:



ప్రపంచంలో ప్రతి మనిషికి స్నేహం ఏదో ఒక సందర్భంలో ఉపయోగపడుతుందని పురాణాల నుంచి నేటి వరకు చెప్పకనే చెబుతున్న అనుభవంతో కూడిన నిజం. స్నేహంగా ఉండి తర్వాత విడిపోయి మళ్లీ కలుసుకోవడంలో ఉన్న సంతోషం వెలకట్టలేనిదని పూర్వ విద్యార్థుల ముక్తకంఠంతో తెలిపారు. మండల పరిధిలోని జానంపేట ప్రభుత్వ పాఠశాలలో 20002001 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు తాము చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడి 25 వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 25 సంవత్సరాలు తర్వాత స్నేహితులందరిని కలుసుకొని ఆనాడు స్మృతులను గుర్తుచేసుకొని నాటి గురువులను ఘనంగా సత్కరిస్తూ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పాఠశాలలో ఆటపాటలు, సంస్కృతి కార్యక్రమాలు చేపట్టి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకర వాతావరణంలో గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహం గొప్పదని ఒక గొప్ప స్నేహితుడు జీవితంలో ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సత్యనారాయణ, బాబు, రాజు, పూల్ చందు, సత్యం, వెంకట నరసయ్య, అప్పారావు, విజయ్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో కొలతల పద్ధతి వద్దు

**- రోజు కూలి రూ.600 చేయాలి: వ్యకాస**



కారేపల్లి మే 25 ప్రభాతవార్త :

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొలతలు పద్ధతి రద్దుచేసి రోజువారి కూలీ 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేసగాని ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం గాంధీనగర్ లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేని సమయంలో కుటుంబానికి ఆసరాగ ఉంటుందని పేదలు ఉపాధి పనికి వస్తున్నారన్నారు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు కల్పించ పోవటంతో ఎర్రని ఎండలోనే కూలీలు పనులు చేస్తున్నారని తెలిపారు. ఎండల వేడికి తీసుకువెళ్లిన మంచినీరు కూడా వేడెక్కి తాగ లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించకపోగా ఫోటో పద్ధతి అంటూ కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కూలీ పైకం చెల్లింపులో కూడా తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాప్యం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారందరికీ ఇచ్చి త్వరితగతిన పూర్తి అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి పని సమస్యలపై ఈ నెల 30న ఖమ్మం కలెక్టరేట్ ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసం వెంకటేశ్వర్లు, ఎరిపోతు ముత్యం, గోవర్ధనగిరి దశరథ్, ఈసం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించడం హర్షణీయం


మణుగూరు, ప్రభాతవార్త, మే 25 :



రాష్ట్రముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించడం హర్షణీయమని మణుగూరు మండల బీసీ సంక్షేమసంఘం నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బుర్రా సోమేశ్వర్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరెంకి వెంకట్రావుగౌడ్, నాగారపు సతీష్‌కుమార్, పెనుగొండ సాంబశివరావు, పొదిల వీరబాబు, జీవీ, కుమారస్వామి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువులను రోడ్లపై వదిలిపెట్టవద్దు

మణుగూరు, ప్రభాతవార్త, మే25 :



పశువులను రోడ్లపై వదిలిపెట్టడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, పశువుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగదారుల మానవహక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. స్థానికులకు కుక్కల బెడద తప్పిందనుకుంటే పశువులతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారులపై, నిత్యం సింగరేణి కార్మికులు డ్యూటీలకు వెళ్లే మార్గాల్లో 24గంటలు పశువులు ఉంటున్నాయన్నారు. ఈ పశువులకు యజమానులు ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉందని, ద్విచక్రవాహనదారులు పశువులను ఢీకొట్టి తీవ్రంగా గాయపడుతున్నారన్నారు. ఇటీవల ఇద్దరు ద్విచక్ర వాహనదారులపైకి పశువులు దూసుకురావడంతో ఢీకొట్టి తీవ్రంగా గాయపడడంతో ఇద్దరిని మెరుగైన వైద్యచికిత్సల కోసం హైదరాబాద్ తరలించారని, సంబంధిత అధికారులు రోడ్లపై పశువులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అలరించిన భక్తి గీతాలు ...!

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో ఆదివారం హైదరాబాదుకు చెందిన ఆవుల లాస్య ఆలపించిన కర్ణాటక సంగీత భక్తి గీతాలాపన భక్తులను అలరించింది. డా. అశ్విన్, రాయప్రోలు సుబ్రహ్మణ్య శర్మ, కే. జగన్మోహిని తదితరులు సంగీత సహకారం అందజేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పై ఆలపించిన భక్తి పాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గీతాలను ఆలకించిన భక్తులను తన్మయత్వంతో పులకరించిపోయారు. భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు.




# కోల్ లారీల లోడింగ్ కాంటాలో తేడాలు

**- అన్‌లోడింగ్ వద్ద రూ.5వేల వరకు నష్టం**

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, మే25 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లారీల కోల్ లోడింగ్‌లో కాంటా తేడాలు వస్తున్నాయని, అన్‌లోడింగ్ వద్ద ప్రతిలారీకి సుమారు రూ.4వేల నుంచి రూ.5వేల వరకు నష్టం వస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో మణుగూరు లారీ ఓనర్స్, కోల్‌ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా అధికారులు వెంటనే కోల్ కాంటాలో వస్తున్న తేడాలను సరిచేయాలని, లోడింగ్, అన్‌లోడింగ్ వద్ద వివరాలు సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. లోడింగ్, అన్‌లోడింగ్‌లలో అవకతవకలపై సింగరేణి అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ఇప్పటికే బొగ్గులోడింగ్ సరిగాలేక లారీఓనర్లు, కోల్‌ట్రాన్స్‌పోర్టర్లు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ తేడాలవల్లనే కొత్త పర్మిట్లు కూడా రావట్లేదన్నారు. మణుగూరు ఏరియా కోల్‌కాంటాలో లారీలకు లోడింగ్ చేసి సీల్‌వేసి లేబుల్‌ప్రకారం కంపెనీలకు బొగ్గు పంపిస్తే అన్‌లోడింగ్ చేసే దగ్గర కాంటా వేస్తు తేడా వస్తుందని అన్నారు. ఇప్పటికే ఆరు కంపెనీలలో ఇదే పరిస్థితి ఉందని, కోల్ ట్రాన్స్‌పోర్టర్లు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కోల్ సప్లై చేసినప్పటికీ ఇన్‌టైంలో ఓనర్లకు కిరాయిలు ఇవ్వకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటికి మణుగూరు ఏరియా జీఎం, అధికారులు కారణమవుతున్నారని, వెంటనే లారీ ఓనర్లకు, కోల్‌ట్రాన్స్‌పోర్టర్లకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, కోల్‌ట్రాన్స్‌పోర్టు, లారీఓనర్స్ అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు చందర్‌రావు, వీకేఎం.ప్రసాద్, మురళీ, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, గోవింద్, మిడిదొడ్ల నాగేశ్వరరావు, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, మే 25 :



మణుగూరు పట్టణంలోని రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయంలో మాజీ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గురిజాల గోపీ ఆధ్వర్యంలో ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు నూరుద్దీన్, ఎండీ.షరీఫ్, మాధవ్‌రెడ్డి, పూనెం సరోజా, శ్యామల, రేణుక, సౌజన్య, రమ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు అఖిల భారత యాదవ మహాసభ అడ్ హాక్ కమిటీ ఎంపిక

**ఇల్లందు అర్బన్, మే 25, ప్రభాతవార్త:**

ఇల్లందు అఖిల భారత యాదవ మహాసభ అడ్ హాక్ కమిటీని యాదవ సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య ఎంపిక చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు యాదవ సంఘ గౌరవ సలహాదారుడిగా ప్రభు నాథ్ యాదవ్, కన్వీనర్ గా మారి రామ లింగం యాదవ్ ఎన్నుకోవడం జరిగిందన్నారు. 100 సంవత్సరాలు నిండిన అఖిల భారత యాదవ మహాసభ ఈనాడు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుందని, ఆ జెండా అండతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మన యాదవులు ఐక్యంగా పనిచేస్తున్నారని, వ్యక్తిగత సమస్యలతో ఏర్పడిన కొన్ని సంఘాలు అన్ని నదులు సముద్రంలో కలిసినట్లు ఏనాటికైనా ఈ సంఘాలు మళ్లీ అఖిల భారత యాదవ మహాసభ జెండా క్రిందకు రావాల్సిందేనన్నారు. మన యాదవుల సమస్యలు అనేకం ఉన్నాయని, వాటిని సాధించుకోవాలంటే ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, వర్గ విభేదాలు ఉన్నప్పటికీ మనమంతా ఐక్యంగా ఉంటేనే, మన వారిని చైతన్యం చేస్తేనే తప్ప మనం సాధించుకోలేమని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నప్పటికీ అగ్రకులాల వాళ్ళు ఐక్యంగా ఉండబట్టే వాళ్ల రాజ్యాధికారాన్ని సాధించుకుంటున్నారని తెలిపారు. మనలో మనకు చిచ్చుపెట్టి ఇతర కులాల వారి సహాయంతో మన అభివృద్ధిని మనమే నాశనం చేసుకోవద్దని కోరారు. రాబోయే ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 24 వార్డులలో మన యాదవుల సత్తా ఏమిటో చూపించి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవులమంతా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా యాదవ సంఘం నాయకులు చేతుల నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్, మొరి మేకల కోటయ్య, బండారి ప్రభాకర్, దుంపటి రవి, వంగపండ్ల నాగరాజు, కావేటి రమేష్, కోడి రాజేందర్, మేకల నాగేశ్వరరావు, కొడారి రాజేందర్, ఎల్లబోయిన ప్రేమ్ కుమార్, పగడాల పవన్, దగ్గుల లింగయ్య, కాసాని రాజేష్, కోడి లక్ష్మయ్య, చందా సైదులు, రాసాల లింగయ్య, పోటు వెంకన్న, బొల్లినేని నాగరాజు, జోన బోయిన సాంబయ్య, మండల వీరన్న, కోడి లక్ష్మీనారాయణ, సంఘ బిక్షపతి, ఈర్ల శ్రీకాంత్, మందా వెంకన్న, చందా ఐలయ్య, వాకదాని వలరాజు, జెట్టి కిషోర్ కుమార్, శీలం నగేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# ఆపదలో ఆస్పత్రులకు తరలించి ఆదుకునేవారే పైలట్లు..

## - నేడే అంతర్జాతీయ పైలట్‌ల దినోత్సవం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎక్కడ ఎవరికి ఏ ఆపదొచ్చినా ఫోన్ చేసిన క్షణాల్లోనే కుయ్..కుయ్ మంటూ వచ్చే వాహనం 108 అంబులెన్స్.... మనిషి ప్రాణాలు కాపాడడంలో ఆ వాహనం పాత్ర ఎంత ఉందో, అంతకు రెట్టింపు పాత్ర వాహనం నడిపే పైలట్లది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలందిస్తూ, మెరుగైన వైద్యం కోసం మెరుపు వేగంతో దవాఖానకు చేర్చడంలో వారికి వారే సాటి. నేడు 26 అంతర్జాతీయ పైలట్ల దినోత్సవంగా వారి సేవలపై ప్రత్యేక కథనం... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2005లో మన హైదరాబాద్ లో మొదలైన 108 సర్వీస్‌లో పైలెట్లు (ఎమర్జన్సీ అంబులెన్స్ డ్రైవర్) వారి పాత్ర అత్యంత కీలకం. వీళ్ళు




ఇఎంఆర్ఐ నుండి ట్రైనింగ్ పొంది, చాల సంవత్సరాల అనుభవం కలిగి ఉంటారు. వీళ్ళు ఎమర్జెన్సీ సంఘటనలో ఫోన్ వచ్చిన వెంటనే అంబులెన్సును సంఘటన స్థలానికి తీసుకెళ్ళి క్షతగాత్రులను అంబులెన్సులోకి ఎక్కించడంలో, స్థలంలో ప్రథమ చికిత్స అందించడంలో, చాకచక్యంగా వాహనాన్ని హాస్పటల్‌కు చేరుస్తూ మెడికల్ టెక్నీషయన్‌కు తోడ్పాటుగా ఉంటారు, వీరికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి శిక్షణ అందిస్తారు. విధి నిర్వహణలో ఎన్నో కష్టలకు తట్టుకొని, చాలీచాలని జీతాలతో సేవలందిస్తూ ఉన్నారు. ఒక్కోసారి భోజనం చేసే టైంలో కాల్‌వస్తె కూడా మధ్యలోనే వెళ్ళిపోవాల్సి వుంటుంది. సరైన వసతులు కూడా లేకుండా పనిచేస్తున్నారు. రిఫెరల్ కేసు వచ్చినపుడు బాధితుని పరిస్థితిని బట్టి ఒక్కసారి వరంగల్, హైదరాబాద్‌కు వెళ్ళాల్సి వచ్చినపుడు, నిర్విరామంగా 8నుండి 10గంటల వాహనం నడపాల్సి వస్తుంది... ఇక జనగామ జిల్లాలో 108అంబులెన్స్ వాహనాలు 12వరకు ఉన్నాయి. ఈ 12 అంబులెన్సులకు 23మంది పైలట్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారుగా 10వేలకు పైగా కేసులను ఆపదసమయంలో ఆసుపత్రులకు తరలించారు. వీరంతా ఆపదలో ఉన్న వారిని రక్షించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తుంటారు. విధి నిర్వహణలో ఎవరి సహాయ సహకారాలు ఉన్నా, లేకున్నా తమ పని తాము చేసుకుపోతూ, రోగుల ప్రాణాలు కాపాడడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. నేషనల్ పైలట్స్‌డే సందర్భంగా పలువురు పైలట్లను పలుకరించగా, వారి అనుభవం, అభిప్రాయాలను పంచుకున్నారు.

### - సర్వీసులో పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉంది..: ఇ.శ్రీనివాస్ (పైలెట్, పాలకుర్తి)

2008 సంవత్సరం నుండి 108సర్వీసులో పైలట్ గా నిర్వాహిస్తున్నాను. చాలాపాయిజన్ కేసులలో సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడినాము. ఈ సర్వీసులో పనిచేస్తున్నందుకు చాలా సంతృప్తి కలుగుతుంది.

### - ఆశీర్వాదాలు పొందడం గొప్పగా అనిపిస్తుంది..: రాజిరెడ్డి( పైలెట్, లింగాలఘణపురం)

నేను 2008నుంచి 108లో పనిచేస్తున్నాను. మాకు ఎమర్జెన్సీ టైమ్‌లో కాల్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వారిని ఆస్పత్రికి తరలించగా, వరి బంధువుల నుంచి పొందే ఆశీర్వాదాలు పొందడం గొప్పగా అనిపిస్తుంది.

### - పైలెట్ల సేవలు అభినందనీయం..: మంద శ్రీనివాస్ ( 108,102 జిల్లా ప్రాజెక్టు మేనేజర్, జనగామ)

108 ఇఎంఆర్ఐ 2005లో ఎమర్జెన్సీ సర్వీసు ప్రారంభమైంది. అంబులెన్స్ ను నడిపే డ్రైవర్ను ఈ 108సంస్థలో పైలట్గా గౌరవిస్తారు ప్రతి సంవత్సరం మే 26 తారీకు ఉన్న జాతీయ పైలెట్ల దినోత్సవం జరుపుకుంటారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు కొన్ని వేలప్రాణాలు కాపాడగలిగారు మన 108పైలెట్లు. గోల్డెన్ అవర్ కాన్సెప్ట్ తో ఫ్రీ హాస్పిటల్ కేరిచ్చుకుంటూ చాలామంది ప్రాణాలు కాపాడగలిగారు. ఒక కేసు రాగానే వెంటనే 30సెకండ్లలో వేకిల్ స్టార్ట్ చేసుకొని ఆక్సిడెంట్ అయిన ప్రాంతానికి కి వెళ్లి వెంటనే హాస్పిటల్కు తీసుకెళ్లే సమయంలో పైలెట్లు తన దృష్టి మళ్లించకుండా కనురెప్ప సైతం కొట్టకుండా లోపల పేషెంటు ప్రాణాలు కాపాడమే తన లక్ష్యంగా పెట్టుకొని అంబులెన్సును సరియైన సమయంలో హాస్పిటల్ కి తీసుకెళ్లే ప్రాణాలు కాపాడమే తన లక్ష్యంగా ఎంచుకున్నారు. తను మధ్యాహ్నం భోజనం చేసే టైములో కేసు వస్తే తన భోజనం బాక్సను పక్కనపెట్టి తీసుకువెళ్తారు ఇలాంటి సర్వీసు ఎక్కడ లేదని, ఇలాంటి సేవలు ఎక్కడ లేవని ఒక 108 సంస్థలు ఉన్నాయని గర్వంగా చెప్పవచ్చు. ఎండనక వాననక చలి అనక ఏ కాలంలో నైనా సరియైన సమయంలో తీసుకెళ్లే ప్రజల ప్రాణాలకు కాపాడడం తమ బాధ్యతగా భావిస్తున్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ఇల్లందు అర్బన్, మే 25, ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా వీసం. కృష్ణయ్య కోరారు. ఆదివారం స్థానిక జియం కార్యాలయంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాల ఆధిపతులతో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులు, కార్యాలయాలలో మామిడి తోరణాలతో కొబ్బరి ఆకులు, అరటి చెట్లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, రంగు కాగితాలతో అలంకరించాలని సూచించారు. తెలంగాణ పరుగులో అధిక సంఖ్యలో పాల్గొనాలని, సాయంకాలం జెకె కాలనీ లోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల ప్రదర్శనశాలలు, తెలంగాణ రుచులను తెలిపే తినుబండారాల శాలలు తెలంగాణ సాంస్కృతిని తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించారు. ఈ వేడుకలకు హాజరై ఉద్యోగులు వారి కుటుంబాలు సంతోషించేలా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు కావలసిన ప్రణాళికను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఓటూ జియం రామస్వామి, ఏజి యం (ఐఇడి) యం. గిరిధర్ రావు, జెకె ఓసీ పిఓ కృష్ణ మోహన్, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం (సివిల్) రవి కుమార్, ఈఈ (వర్క్ షాప్) పి. పవన్ కుమార్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా కామేపల్లిలో 43.8 మి.మీ వర్షపాతం నమోదు

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లాలో శనివారం ఉదయం 8:30 నుంచి ఆదివారం ఉదయం 8:30 గంటల వరకు 157.8 మి.మీ వర్షాపాతం నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యధికంగా కామేపల్లిలో 43.8 ఉండగా, అత్యల్పంగా మధిరలో 3.0 మి. మీగా ఉంది. అటు సింగరేణి 15.2, రఘు నాథపాలెం 22.4, ఖమ్మం ( రూరల్) 6.4, తిరుమలాయపాలెం 26.8, కూసుమంచి 3.2, నేలకొండపల్లి 3.6, చింతకాని 5.6, ఖమ్మం ( అర్బన్) 8.4, కొనిజర్ల 6.4, ఏన్కూరులో 13.0 నమోదైంది.



# ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మే 27 నుండి చివరి విడత ఉపాధ్యాయ శిక్షణలు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :

స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పెద్ద పెండ్యాల , ధర్మసాగర్ లో తెలుగు, హిందీ, భౌతిక జీవశాస్త్రల 6 నుండి 10వ తరగతికి బోధించే ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీల, తెలంగాణ మోడల్ పాఠశాలల, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన నిర్దేశించిన ఉపాధ్యాయులు ఈనెల 27వ తేదీ నుండి 31 వరకు తుది విడత శిక్షణకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఓ ప్రకటనలో తెలిపారు. రెండవ విడతలో హాజరు కాని తెలుగు, హిందీ, భౌతిక, జీవశాస్త్రాలకు చెందిన ఉపాధ్యాయులు కూడా ఈ మూడవ విడత శిక్షణలో హాజరు కావచ్చని ఆమె తెలిపారు. ఉపాధ్యాయు లందరూ కూడా ఉదయం 9:00 నుండి సాయంత్రం 5 గంటలవరకు జరుగు శిక్షణలో మొబైల్ ఫోను, సంబంధిత విషయాల వారి పాఠ్య పుస్తకాలను తీసుకొని రావాలని కోరారు. ఉర్దూ మీడియానికి చెందిన భౌతిక మరియు జీవశాస్త్రాలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయులు కూడా ఈ వేదికలోనే శిక్షణకు హాజరుకావాలని హనుమకొండ డి ఈ ఓ తెలిపారు.

# బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు స్క్రూటినీకి హాజరు కావాలి

## డి. ఈ ఓ.వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :*

హనుమకొండ జిల్లా నుండి బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు అందరూ ఈనెల 26వ తేదీన (సోమవారము రోజు) మధ్యాహ్నము రెండు గంటలకు స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పెద్ద పెండ్యాల నందు స్క్రూటినీకి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్సీ ఆర్టీ వెబ్సైట్ ద్వారా ఎస్సీ ఆర్టీ ప్రకటన ప్రకారం హనుమకొండ జిల్లాకు చెందిన 39 మంది ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేస్తున్నట్లు అప్లై చేసుకున్నారని, ఇలా అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల నుండి మూడు ఉత్తమ ప్రాక్టీసులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని, దాని కోసము అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నము రెండు గంటలకు తమ యొక్క పిపిటి, ఆడియో విజువల్ డెవలప్మెంట్ ఇన్నర్శేషన్ తో మరియు ఇతర మెటీరియల్ తో హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.

# బలగం ఫేమ్ అంజన్న (జీవి బాబు) కన్నుమూత

## అనారోగ్యంతో వరంగల్లో మృతి చెందిన జీవీ బాబు



*మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

బలగం సినిమా నటుడు అంజన్న (జీవి బాబు) అనారోగ్యంతో ఆదివారం వరంగల్లోని ఒక హాస్పిటల్ లో మృతి చెందాడు. కమెడియన్ వేణు యెల్దండి దర్శకత్వం, దిల్ రాజు ప్రొడక్షన్ లో వచ్చిన సినిమాలో బాబు హీరో ప్రియదర్శి తాతగా నటించి ఆకట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో డయాలసిస్ పొందుతున్నారు. ఈ మధ్యే బలగం డైరక్టర్ వేణు యెల్దండి, హీరో ప్రియదర్శి గారు జీవి బాబు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. బలగం చిత్ర బృందంలోని సభ్యులు బాలు కాయితి, ఆకునూరి దేవయ్య, బలగం కొమురమ్మ లు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వచ్చారు. డైరక్టర్ వేణు యెల్దండి జీవి బాబు సతీమణితో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. జీవి బాబుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంతలోనే జీవి బాబు మరణించడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని డైరక్టర్ వేణు యెల్దండి పేర్కొన్నారు. హీరో ప్రియదర్శి జీవి బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. జీవి బాబు రంగస్థల నటుడు.. బలగం సినిమా తర్వాత రజాకార్ సినిమాలో కూడా నటించారు. మొత్తం ఇప్పటికి జీవి బాబు 20 సినిమాలకు పైగా నటించిన.. బలగం సినిమాతో గుర్తింపు వచ్చింది.

# ఆదివాసీ సోదరులారా వాస్తవాలు తెలుసుకోండి

## - పీసా గ్రామసభల్లో సమస్యలను ప్రస్తావించండి

## - మండల నాయకులు కారం శ్రీరాములు

దమ్మపేట, మే 25 ప్రభాతవార్త:



ఆదివాసి సోదరులారా పిసా గ్రామ సభలు గమనించండి వాస్తవాలు ఏమిటో, తెలుసుకోవాలి అంటూ మండల నాయకులు కారం శ్రీరాములు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పామాయిల్ మొక్కలేదే సమస్య కాదని పోడు భూముల పట్టాలు రావలని న్యాయం, కావలసినవారు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో మాదిరిగానే మన దమ్మపేట మండలంలో ఉన్నారని అన్నారు. నాకు తెలిసి 84 మంది పోడు నిర్వాసితులు ఆదివాసి గిరిజన రైతులు, సీతారామ ప్రాజెక్ట్ 2019లో అగ్రిమెంట్ పూర్తిచేసుకోని గిరిజన రైతులకి డబ్బులు ఇవ్వకుండా నేటి వరకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది అధికారుల ప్రభుత్వాల..? మీరే చెప్పండి మీరే తెలుసుకోండి అని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ నిర్వాసితులు నష్టపరిహారం పై ఏ నాయకుడు ఏ పార్టీ నాయకులు మాట్లాడు తున్నారు. ఇదే సీతారామ ప్రాజెక్ట్ గిరిజన ప్రాంతాలలో జగ్గారం పరిధిలో ఒక ఎకరానికి రూ..8 లక్షలు ఇస్తామన్న డబ్బులు నేటి వరకు ఇవ్వలేదు అన్నారు. ఈ భూములలో పామాయిల్ పెంచారు వాటిని తొలగించాలంటే వాటి ఆదాయంతో చూస్తే సుమారు ఎకరానికి రూ.50 లక్షలు ఇచ్చినా కూడా చెరిపోవేమో..!! బుగ్గపాడు పరిధిలో ఒక ఎకరానికి రూ. 14 లక్షల చొప్పున నష్టపరిహారం ఇచ్చారు!!యాతల కుంటలో ఒకఎకరానికి రూ. 10 లక్షలు చొప్పున ఇచ్చారు.!!జూలూరుపాడు ఏన్కూరు పరిధి గిరిజన రైతులకు ఒక ఎకరానికి రూ 24 లక్షలు చొప్పున ఇచ్చారు. ఒక్కొక్క చోట ఒక్కొక్క ప్యాకేజీ ఎందుకలా ఈ గిరిజనులు ఈ జాతి మనుషులని వ్యవసాయ భూములను విభజిస్తున్నారు..? దేనికోసం ఈ విభజన ప్రశ్నించే వారు లేరా ప్రశ్నిస్తే తప్పు..??రేపు జరిగే పిసా గ్రామ సభలు ప్రభుత్వం నిర్వహిస్తుంది మీకున్న ఇబ్బందులు మీకు జరిగిన అన్యాయం సంబంధించిన అధికారులకి తెలియపరచి సీతారాం ప్రాజెక్టు నిర్వాసితులు న్యాయం జరిగే విధంగా కోరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు.

# ఫారెస్టు సిబ్బందిపై గిరిజనుల ఫిర్యాదు




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం అటవీ రేంజ్లో పనిచేస్తున్న సిబ్బందిపై మండల పరిధిలోని గడోరుగట్టు గ్రామానికి చెందిన గిరిజనులు ఆదివారం దుమ్ముగూడెం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని చిన్ననల్లబెల్లి సమీపంలో ఉన్న గడ్డోరుగట్టుకు చెందిన గిరిజనులకు ఫారెస్టు శాఖ అధికారులకు గత కొంతకాలంగా వివాదం నడుస్తుంది. ఇట్టి పోడు వివాదం కోర్టు పరిధిలో ఉంది. ఇలా ఉండగా ... ఆదివారం ఉదయం కొందరు ఫారెస్టు సిబ్బంది వివాదంలో ఉన్న భూమిలో చెట్లు నరికి గిరిజనులపై ఆ నెపం నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అక్కడి గిరిజనులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయమై విచారణ చేసి అటవీ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని దుమ్ముగూడెం పోలీసులకు వారు విజ్ఞప్తి చేశారు.




# రైతాంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

## - చంద్ర అరుణ


దమ్మపేట రూరల్, మే 25 ప్రభాతవార్త :



నేడు మన దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులుకురాలు చంద్ర అరుణ అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా ప్రథమ మహాసభలలో భాగంగా ఆదివారం ఏనుగు అప్పయ్య నగర్, వినాయక ఫంక్షన్ హాల్ లో అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతీయ వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడం చిన్న ,సన్న కారు మధ్యతరగతి, రైతులను మన వ్యవసాయ రంగాన్ని మొత్తం నాశనం చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల రైతాంగం అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. దీని అంతటికి మోడీ ప్రభుత్వమే కారణమని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలు మరిచి రైతాంగానికి వెన్నుపోటు పొడిచిందని రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను ఇస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వం మే రైతాంగానికి ఎరువులు, విత్తనాలు, అందించాలని అదేవిధంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అరుణ పతకాన్ని జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న ఎగరవేయగా జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ అమరవీరుల సంతాపాన్ని ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము, గోకినపల్లి ప్రభాకర్, నుపా భాస్కర్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు ధర్మ, కంగాల కన్నయ్య , ఈసం శంకర్, భానోత్ పంతులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరబాబు, నకిరికంటి నాగేశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కచ్చల కల్పన, తోడెం దుర్గమ్మ, సావిత్రి ,అమర్లపూడి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ బాబును అభినందించిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత , కవిరత్న సురేష్ బాబు తోటమళ్లను ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అభినందించారు. ఆదివారం స్థానిక కేకే ఫంక్షన్ హాల్ నందు జరిగిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అద్దంకి దయాకర్ వివిధ రంగాలలో పలు అవార్డులు సాధించడమేకాక ,పదో తరగతి సైన్సు సబ్జెక్టులో నూరుశాతం ఫలితాలు సాధించి కవిరత్న జాతీయ పురస్కారం పొందినందుకు సురేష్ బాబు ను అభినందించారు .సదస్సులో సురేష్ బాబు చేసిన ప్రసంగం సభలో నవ్వులు కురిపించింది.

# శభాష్ కానిస్టేబుల్..

**- ఎనిమేదేళ్ళలో మండల ప్రజల మన్ననలు పొందిన బాలాజీ**

**- సిపిలు విష్ణు ఎస్ వారియర్, సునీల్ దత్‌ల నుండి క్యాష్ రివార్డులు..**

**తల్లాడ, మే 25, ప్రభాతవార్త**



ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఎనిమిది సంవత్సరాల పాటు తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బాణోత్ బాలాజి ఖమ్మం ట్రాఫిక్‌కు బదిలీ అయ్యారు. మండల వ్యవస్థ అమలయ్యాక తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎనిమిది సంవత్సరాల పాటు పనిచేసిన బాలాజి వృత్తికే వన్నె తెచ్చారు. ఎనిమిదేళ్ళలో ఎనిమిది మంది ఎస్సైలతో కలిసి పనిచేసిన బాలాజి వృత్తి పరంగా కానిస్టేబులే అయిన కొంత మంది ఎస్సైల కంటే స్పందించిన తీరు అమోఘం అని చెప్పవచ్చు. ఏ సమయంలో కానిస్టేబుల్ గా తల్లాడకు బదిలీపై వచ్చారో అందరికి తలలో నాలుకగా గ్రామాల్లో ఏమైనా సంఘటలను జరిగితే ముందుగా సమాచారం వచ్చేది బాలాజికే. అతడు డ్యూటీలో లేనప్పుడు కూడా ఏదేనీ పెద్ద సంఘటన జరిగినట్లు సమాచారం వస్తే ముందుగా ఎస్సైకు సమాచారం ఇవ్వడం, చిన్న సమస్య అయితే సహచరులకు చెప్పి సంఘటనా స్థలంకు పంపించడంలో బాలాజీ వ్యూహాత్మకంగా వ్యవహరించే వారని పోలీస్ సిబ్బంది వ్యాఖానిస్తున్నారు. ప్రధానంగా తల్లాడ నుండి దేవరపల్లి రాష్ట్రీయ రహదారి కావడం, రోడ్డు ప్రమాదాలు భయంకరంగా జరుగుతుండగా ఆయన స్పందించే తీరుతో క్షతగాత్రులు కూడా కొందరు ప్రాణాలతో బయటపడ్డ సంఘటనలు కూడా లేకపోలేదు. కరోనా



సమయంలో కూడా బాలాజీ ప్రాణాలకు తెగించి సేవా కార్యక్రమాలు పాల్గొనడంతో అప్పటి సిపి విష్ణు ఎస్. వారియర్ నుండి రివార్డు అందుకున్నారు. ఇటీవల వైరాలో వృద్ధ మహిళను దొంగలు బంధించి బీరువాలో ఉన్న నగదు, నగల కేసును చేధించడంలో బాలాజీ కీలకమని చెప్పవచ్చు. దొంగలు ఇబ్రహీం పట్టణం నుండి వైరా వచ్చినప్పుడు నెంబర్ ప్లేట్, తిరిగి వెళ్ళే ముందు కోదాడ, పెనుగంచి ప్రోలు మీదుగా హైవేలో వెళ్ళేటప్పుడు కారుకు మరో నెంబర్ ప్లేట్ వాడటం, టోల్ గేట్ల వద్ద సీసీ కెమెరాల్లో పర్యవేక్షించడంలో గుర్తించడంతో పాటు దొంగల్లో ఒకరికి గుంటూరులో ఓ మహిళతో అక్రమ సంబంధం ఉండటంతో కూపీ లాగి కేసును చేధించడటంలో కీలకంగా మారరని పోలీస్ వర్గాలే వెల్లడిస్తున్నాయి. దీంతో ఖమ్మం సీపీ సునీల్ దత్ బాలాజీకి క్యాష్ రివార్డు అందజేసి అభినందించారు. ఒక కానిస్టేబుల్‌కు ఇంత గౌరవం దక్కడం గౌరవమే అయినా బాలాజీను ఆదర్శంగా తీసుకుని సిబ్బంది ముందుకు సాగితే పోలీస్‌లపై ప్రజలకు మరింత గౌరవం పెరుగుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## తల్లాడ మస్‌జిద్ కమిటీ అధ్యక్షులుగా షేక్ మస్తాన్



**తల్లాడ, మే 25, ప్రభాతవార్త**

తల్లాడ మస్‌జిద్ కమిటీ అధ్యక్షులుగా షేక్ మస్తాన్, ఉపాధ్యక్షులుగా షేక్ నిజాం ఎన్నికయ్యారు. ఆదివారం మస్‌జిద్ కమిటి ఆవరణలో ముస్లిం సోదరులు సమావేశమై చైర్మన్‌గా తిరిగి మస్తాన్‌ను ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులుగా రోబో, షేక్ సైదా, షేక్ నిజాం, మదార్, షేక్ బాజి షరీఫ్, యాకూబ్ పాషా, షబ్బీర్, బడేమియా, జాన్‌బాబు, మున్నా, యాకుబ్, షేక్ జక్రియా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ముస్లిం ల సంక్షేమం కోసం తన వంతు పాటుపడతానని తనను తిరిగి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు

**తల్లాడ, మే 25, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, పద్మావతిల కుమారుల పంచెల వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో చిన్నారులను దయాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్, దుండేటి వీరారెడ్డి, అన్నం కోటారెడ్డి, పోతురాజు కోటయ్య, ప్రముఖ వ్యాపారి బండారు నరసింహారావు, దుండేటి కేశవరెడ్డి, శీలం కోటారెడ్డి, కోడూరి వీరకృష్ణ, కోసూరి నరసింహారావు, కస్తూరి రాజు, జర్నలిస్టులు ఎండి. బహుదూర్, జి. నారాయణ, దాసరి శ్రీను తదితరులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయండి

**- అతిథిగా హాజరుకానున్న రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త :**





కామేపల్లి సొసైటీ కార్యాలయం లో జీలుగులు, వరి విత్తనాలు 50 శాతం రాయితీపై పంపిణీ కార్యక్రమం ను ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా సోమవారం 9.30 గం టలకు,10 గంటలకు కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులు 65 మంది లబ్ధిదారు లకు,అదే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 27 మంది లబ్ధి దారులకు పంపిణీ చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివా రం తెలిపారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్, రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాం గ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, ఆయా గ్రామాల లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రభుత్వమే విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై రైతులకు అందించాలి..

**- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు**

**కొణిజర్ల మే 25 ప్రభాతవార్త:**

ప్రభుత్వమే నాణ్యమైన ఎరువులు విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసిం ఒక ప్రకటనలో ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొద్ది రోజులలో వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు,విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. అవగాహన లోపం వల్ల రైతులు గ్రామాలలో కల్తీ విత్తనాల బారిన పడుతున్నారని తెలిపారు. కార్పోరేట్ విత్తన కంపెనీలు గ్రామాలో ఏజెంట్లను ఏర్పాటు చేసి మా విత్తనం మంచిది అంటే మా విత్తనం మంచిదని రైతుల చుట్టూ తిరిగి ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు గ్రామాల్లో హల్ చల్ చేస్తున్నా వ్యవసాయ అధికారులు జాడ కన్పించటం లేదని, నకిలీ విత్తన వ్యాపారులపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలన్నారు. రుతుపవనాలు ముందుగానే వచ్చాయని భూములను అధిక కౌలుకు తీసుకొని సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారని, ఎకరం కౌలు రూ30ల నుంచి రూ45లు వరకు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారని,ఈ ఏడాది ముందుగానే ఋతుపవనాలు రావడంతో పత్తి సాగు చేసేందుకు సిద్ధమవుతుండగా, రైతులకు ఎన్ని విత్తనాలు కావాలనేది ప్రభుత్వం వద్ద లెక్కలు లేవని, ప్రైవేట్ విత్తన కంపెనీలు మాత్రం 80 శాతం విత్తనాలని తయారు చేసి దిగుమతి చేస్తున్నట్లు తెలుస్తుందని, విత్తనాల నాణ్యతతో పాటు నాసిరకం తదితర విత్తనాలను చెక్ చేయడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా వైఫల్యం చెందిందని,వెల్లడించారు. ఈ వ్యవసాయ సీజన్ లో రైతులకు సరిపడా విత్తనాలు సప్లై చేసే పరిస్థితి ప్రభుత్వం దగ్గర లేదని, రాష్ట్ర ప్రభుత్వం విత్తనం అమ్మితే పీడీ యాక్ట్ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని చెబుతున్నా, ఆచరణలో అమలు కావడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలే విత్తనాలపై పెత్తనం చెలాఇస్తున్నాయని రైతులకు విత్తనాలు వాడితే తెగుళ్లు రావు,కలుపు మందులు పిచికారి చేయాల్సి న అవసరం లేదంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయన్నారని, నకిలీ విత్తనాల సరఫరాలో వ్యవసాయ అధికారులు కంపెనీలు కుమ్మక్కై రైతులకు కట్టబెడుతున్నారఅనే ప్రచారం జరుగుతుందని, తద్వారా ప్రతి ఏటా నాలుగైదు లక్షల ఎకరాలలో రైతులు పంట నష్టం నష్టపోతున్నారని కల్తీ విత్తనాలతో పంట దెబ్బతింటే దానికి పరిహారం కూడా రైతులకు అందడం లేదున్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన షాపుల నుంచే విత్తనాలను కొనుగోలు చేసే విధంగా రైతులకు అవగాహన ప్రభుత్వం కల్పించాలని తెలిపారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**తల్లాడ, మే 25, ప్రభాతవార్త:**



స్థానిక కూల్ డ్రింక్ షాప్ యజమాని పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయ్) గృహంలో ఆదివారం జరిగిన పూజా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును అభినందించారు.

# ప్రగతి పథంలో మహిళా సాధికారత సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, మే 25, ప్రభాతవార్త*

ప్రగతి పథంలో మహిళా సాధికారత సాధించాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజున హన్మకొండలోని తమ నివాసంలో సంగెం మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రగతి పథంలో ప్రతి మహిళా సాధికారత సాధించాలన్న



సంకల్పంతోనే మహిళలకు ప్రత్యేక సంక్షేమ సంయుళిత విధానాలతో ప్రగతి వైపు అడుగులు వేసేందుకు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను దృఢ సంకల్పంతో ప్రతి మహిళా మొక్కవోని శక్తి సామార్ధ్యాలతో సద్వినియోగం చేసుకొని కష్టపడినప్పుడే ప్రభుత్వం గర్వించేలా ప్రతి మహిళా ప్రగతి పథంలో ప్రతిభింబించిలే రాణించినప్పుడే అభివృద్ధి సాధికారతను సాదిస్తారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పథంలో ప్రతిభింబించేలా వినూత్నమైన పథకాలను రూపొందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఇందులో రైతులు వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మహిళలు, వృద్దులు, నిరుద్యోగ యువత, ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాన్ని బలోపేతం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలన్న దృడ సంకల్పంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల, మత బేదం లేకుండా అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేష్, నాయకులు కందకట్ల నరహరి, మహిళా నాయకురాలు సంధ్యారెడ్డి, ఆయా మండల గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మామునూరు ఏసిపి

*పర్వతగిరి, మే 25, ప్రభాతవార్త*

పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను మామునూరు ఏసిపి సందర్శించారు. ఆదివారం ఉదయం మామునూరు ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మామునూరు ఏసిపి ఎన్.వెంకటేష్ పర్వతగిరి పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారు ఏమేం డ్యూటీ చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటీలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బంది అందరితో కలిసి మొక్కను నాటారు. ఇందులో సీఐ పర్వతగిరి బి.రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్, బి.స్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇన్‌చార్జ్‌ల పాలనలో ఇస్లావత్ తండా

### -తండా వైపు కన్నెత్తి చూడని కార్యదర్శి,ప్రత్యేక అధికారి

### -వెలగని వీధి లైట్లు

### -సమస్యలతో సతమతమవుతున్న తండా వాసులు

### -పట్టించుకోని అధికారులు,పాలకులు

*పర్వతగిరి, మే 25, ప్రభాతవార్త*

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని..పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని పాలకులు చెబుతుంటారు. కానీ పల్లెల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి, కనీసం వాటిని పట్టించుకునే నాథుడే లేకపోతే ఇక గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది. కనీసం వీధి లైట్లు సైతం వెలగని పరిస్థితి. పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యా నిర్వహణ మొత్తం ఇన్‌చార్జ్‌ల పాలనలో కొనసాగుతోంది. రికార్డుల నిర్వహణ, గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనుల వివరాలు, వాటికి సంబంధించిన జమ ఖర్చుల వివరాలు నమోదు అస్తవ్యస్థంగా తయారైంది. పంచాయతీ కార్యాలయంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా




లేకుండా ఉంది. అలాగే వీధి లైట్లు సైతం వెలగక తండాలో అంధకారం నెలకొంది. అయితే పంచాయతీ పాలన సక్రమంగా అమలు చేయాలంటే నిధులు లేవని, దీంతో ఎక్కడి పనులు అక్కడే ఉండి పోతున్నాయి.

చుట్టపు చూపుగా ప్రత్యేక అధికారి..

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పాలన ముగియగానే పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికో ప్రత్యేక అధికారిని నియమించారు. అయితే ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీకి నియమించిన ప్రత్యేక అధికారి చుట్టపు చూపుగా వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జనవరి 26, రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భాల్లో తప్ప ఒక్క రోజు కూడా తండాకు వచ్చిన దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎవరో కూడా కొందరికి తెలియని పరిస్థితి నెలకొంది. అత్యవసర పనులు, బిల్లులు, రికార్డులు ఏమైనా ఉంటే పంచాయతీ సిబ్బంది మండల కేంద్రానికి తీసుకుని వెళ్తే క్లియర్ చేస్తున్నారు. దీంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పట్టించుకోనే పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ సమస్యలతో సతమతమవుతుంది. అయితే గిరిజన తండా గ్రామ పంచాయతీలపై స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే సైతం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్లు తండా వాసులు అంటున్నారు. పేరుకే పంచాయతీలు ఏర్పాటు చేసిన, వాటి నిర్వహణను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే తండాలో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల నియామకం!

*ఎడ్యుకేషన్ కేయూ, మే 25 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) నూతన ప్రోగ్రాం ఆఫీసర్లను నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కంప్యూటర్ విభాగానికి చెందిన డాక్టర్ శ్రీలత, సంస్కృత విభాగానికి చెందిన డాక్టర్ చందర్, కామర్స్ విభాగానికి చెందిన డాక్టర్.రమేష్ లకు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయ భావాన్ని, క్రమశిక్షణ, శ్రమ విలువను పెంపొందించడానికి ఎన్‌ఎస్‌ఎస్ ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమింపబడిన వారిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ రమేష్ కళాశాల బోధనేతర సిబ్బంది అభినందించారు.






# జంగాల కాలనీలోని విద్యుత్ వెలుగులు...

### - 15 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ఎమ్మెల్యే రాగమయి...

### - పండగ చేసుకున్న కాలనీవాసులు...

*సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డ్ జవహర్ నగర్ లో జంగాల కాలనీ లో గత 15 సంవత్సరాలు గా కాలనీ లో కరెంట్ పోల్స్ లేక అనేక ఇబ్బందులు పడుతున్న జంగాల కాలనీ ప్రజలు సమస్యలను ఎట్టకేలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ల కృషి ఫలితంగా కాలనీ పురవీధుల్లో విద్యుత్ వెలుగులు నెలకొన్నాయి. ఆనాడు అసెంబ్లీ ఎన్నికలు సమయం లో వారి సమస్యలు తెలుసుకొని, వారికీ ఇచ్చిన మాట ప్రకారం సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో సుమారు 14 లక్షలు రూపాయలు తో 80 పోల్స్ ను కాలనీ కీ అందించిన క్రమంలో ఆ కరెంట్ పోల్స్ ను శనివారం రాత్రి విద్యుత్ శాఖ వారు కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు అందిస్తున్న సందర్భంగా జవహర్ నగర్, జంగాల కాలనీ ప్రజలు తో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఏళ్ల తరబడి నిరీక్షణ కు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ద్వారా జంగాల కాలనీ సమస్యలు తీరుతున్నాయి అని జంగాల కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలుకుతూ కాలనీవాసులు పండగ వాతావరణం తలపించేలాగా చేసుకున్నారు., ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీచైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమీషనర్ కె నరసింహ, ఎస్సై కవిత విద్యుత్ శాఖ డి ఈ రాములు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, జవహర్ నగర్, జంగాల కాలనీ ప్రజలు, మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పలమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ భాగం



*కల్లూరు, మే 25, ప్రభాతవార్త:*

కల్లూరు మండలం బోడెమెల్ల గ్రామంలో బలుసుపాటి కిరణ్ గృహంలో ఆదివారం జరిగిన ఉప్పలమ్మ దేవత పూజ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి పాల్గొని ఆ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-ప్రజా సంఘాల నాయకులు గుడవర్తి, కేవి రామిరెడ్డి**

**నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్తః**



జూన్ 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశం సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ముఖ్యఅతిధులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన జరగవలసిన సార్వత్రిక సమ్మె అనివార్య కారణాల వలన ఆసమ్మెను జాతీయ కార్మిక సంఘాలు జూన్ 9వ తేదీన జరిపేందుకు నిర్ణయించాయని వారు చెప్పారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను మార్పుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు పేరుతో తీసుకువచ్చిందని వారు విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు యూనియన్‌లు పెట్టుకునే చట్టాలను కల్పించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, భీమా సౌకర్యం కల్పించాలని వారు చెప్పారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మార్పు చేసి బిజేపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాలలో 12 గంటల పని దినాలను తీసుకు వచ్చారని వారు చెప్పారు. పని గంటల పెంపుకు, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ జూన్ 9వ తేదీన జరిగే సమ్మెలో ప్రజాస్వామిక వాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కట్టెకోల వెంకన్న, గంజికుంట్ల వెంకటయ్య, పొట్టపింజర స్టాలిన్, పెద్దపాక మల్లేశ్వరరావు, సామాల మల్లిఖార్జునరావు, లక్ష్మయ్య, కేవిచారి, సైదమ్మ, ఎడ్ల తిరుపారావు, డి.నాగేశ్వరరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 30న జరుప తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు**

**కె.వి రామిరెడ్డి పిలుపు**

**నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:**



ఈనెల 30వ తేదీన ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం ఆసంఘం నాయకుడు పెదపాక మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ పనికి రోజుకు రూ.600లు కూలి ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పాటు పని దినాలు కల్పించాలని, కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని, పని చేసే ప్రదేశం లో భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, కొడవలి, గొడ్డలి లాంటి వస్తువులు అందజేయాలని ఆయన చెప్పారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడిలో వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకం వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు తమ సంఘాల తరఫున వ్యవసాయ కార్మిక సంఘానికి కూలీలకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసేందుకు కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, గడిపూడి వెంకటేశ్వర్లు(స్వామి), బొడ్డు ఆంజనేయులు, యడవల్లి సైదమ్మ, తాళ్లపల్లి బేబీరాణి, తాళ్లపల్లి రమాదేవి, గంజికుంట్ల వెంకటయ్య, ధీరావత్ నాగేశ్వరరావు, కొలికిపొంగు వెంకటనర్సు, లక్ష్మణ్, పొట్టపింజర పుల్లయ్య, తిరుపతిరావు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి అధ్యక్షుడిగా మండేపూడి ఎన్నిక

**- పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి**

**- గ్రామాల్లో టిడిపికి తగ్గని ఆదరణ**

**- మండల కమిటీ అధ్యక్షుడు మండే పూడి**

**కారేపల్లి మే 25 ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాల్లో టిడిపి పార్టీ పట్ల ఏమాత్రం ఆదరణ తగ్గలేదని కార్యకర్తలు నాయకులు పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మండే పూడి శ్రీనివాసరావు అన్నారు.సింగరేణి మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం పార్టీ సంస్థ గత ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేశారు. పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ పరిశీలకులు రామనాథం సమావేశ తేదీ ప్రకటించి గ్రామ శాఖలకు సమాచారం అందించారు. ఈ క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆదివారం కారేపల్లి కి వచ్చి పరిశీలకుల కోసం వేచి చూశారు. పరిశీలకులు సమావేశానికి రాకపోయేసరికి హాజరైన 20గ్రామ శాఖలు మండల టిడిపి అధ్యక్షుడిగా మండేపూడి శ్రీనివాసరావుమండల కార్యదర్శిగా చిత్రాభద్రయ్యను గ్రామాల కమిటీల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పాల్గొన్న 20 గ్రామ కమిటీల అధ్యక్షుల ఏకాభిప్రాయం కనుగుణంగా మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి కమిటీ అధ్యక్షుడు ఎన్నికైన మండెపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణి మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు బాధ్యతను నెరవేరుస్తానని భరోసా కల్పించారు. పార్టీకి సంబంధించిన ప్రతి సమాచారం గ్రామ కమిటీలకు కడపలో జరుగు మహానాడు కార్యక్రమంలోపు పార్టీ సంస్థలతో ఎన్నికలు నిర్వహించే క్రమంలో మండల కమిటీ సమావేశం జరిగింది అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పిటిసి గ్రామ సర్పంచుల ఎన్నికల్లో తమ సత్తాను టిడిపి చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనేక ప్రాంతాల్లో ప్రజలు ప్రత్యామ్నా పార్టీ వైపు చూస్తున్నారని ఈ విషయాన్ని టిడిపి శ్రేణులు గ్రహించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో అందరం పార్టీ పటిష్టం కోసం కలిసి పని చేయాలని సూచించారు. గ్రామాల్లో పార్టీ బలోపేతం చేసే క్రమంలో గ్రామ కమిటీలు చురుగ్గా పనిచేయాలి అన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు చురుకుగా మారుతున్నాయని కూటమి ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది అన్నారు. టిడిపికి పూర్వ వైభవం తీసుకొచ్చే క్రమంలో ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చిన్ని శ్రీనివాసరావు గంగరబోయిన శ్రీనివాస్ ఎలగందల మధు బొగ్గారపు ముఖర్జీ గ్రామ కమిటీల అధ్యక్షులు దుద్దుకూరి కొండలరావు సామినేని నరసింహారావు ఆర్ రామకృష్ణ ఎన్ వెంకటేశ్వర్లు ఎస్ కే మీరా సాహెబ్ ఎం రామ్మూర్తి కే శేషయ్య వి సూర్యనారాయణ భూక్య లక్ష్మి వాంకుడోత్ బద్రు బండారు శ్రీహరి ఎన్ మాధవరావు పిట్టల వెంకటేశ్వర్లు బర్మావత్ కృష్ణ ఏసుదాస్ బిబిక్కు గుజరాత్ సక్రు దారావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర బిజేపి ప్రభుత్వ పధకాలను సద్వినియోగం చేసుకోండి

**-మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు**

**నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్తః**



కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పధకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. చేతివృత్తిదారుల కోసం కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం విశ్వకర్మ యోజన పధకం క్రింద మంజూరైన కిట్లను ఆదివారం రాయగూడెం గ్రామం నందు లబ్దిదారులకు ఆయన అందచేసారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర బిజేపి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ పధకాలను ప్రజలు వినియోగించుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి ఉపాధ్యక్షుడు కొండ హర్షవర్ధన్, మండల బిజేపి నాయకులు కాళంగి వెంకటేశ్వర్లు, పోతనబోయిన శేషు, సూరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

**- తాసిల్దార్ సిహెచ్ సుధాకర్**

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త :**



కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా సోమ వారం ఉదయం 10 గంటలకు కామేపల్లి రైతు వేదికలో చెక్కులను పంపిణీ చేయ డం జరుగుతుందని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ఆదివారం తెలిపారు.లబ్ధిదా రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.చెక్కులు పం పిణీ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తాసి ల్దార్ తెలిపారు.

# పోలీస్ కానిస్టేబుల్‌ల బదిలీ

**కామేపల్లి,మే 25 ప్రభాతవార్త :**

కామేపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుళ్లుగా పనిచే స్తున్న గుగులోత్ సీతారాములు, పి.జ్యోతి బస్, సిహెచ్ నరేందర్ బదిలీ అయ్యారు.ఈ మేరకు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత కొన్నిళ్ళుగా ఇక్కడ బాధ్యతాయుతం గా సమర్థవంతంగా విధులు నిర్వహించి పోలీస్ కానిస్టేబుల్ వృత్తికే వన్నె తెచ్చి ఆ దర్శంగా నిలిచిన జి.సీతారాములు ఖ మ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్, పి.జ్యోతి బస్ కల్లూరు,సిహెచ్ నరేందర్ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడం జరిగింది.

# ఉద్యోగులకు క్రీడల నిర్వహణతో కొత్త ఉత్తేజం





**- ఐటీడీఏ అధికారులు, సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్**

**- ప్రారంభించిన ఐటీడీఏ పీవో రాహుల్**

**పాల్వంచ, మే 25 – ప్రభాతవార్త:**

ప్రతిరోజు తాను పనిచేసే కార్యాలయంలో, అధికారులు ఆకస్మిక పర్యటనలకు వెంట వెళ్లి విధి నిర్వహణలోబాధ్యతగ పనిచేసి ఇంటి సభ్యుల పట్ల కూడా సమయం కేటాయించలేక సతమతమవుతున్న ఉద్యోగులకు సరదాగా ఇటువంటి క్రీడలు నిర్వహించడం మనసుకు ప్రశాంతత చేకూరి శరీరంకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తోందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు కిన్నెరసాని లోని మోడల్ క్రీడా పాఠశాల మైదానములో ఐటీడీఏ భద్రాచలం అధికారులు మరియు సిబ్బంది ఏ టి డి ఓ ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆటవిడుపుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఆయన పాల్గొన్నారు. ఐటిడిఏ అధికారులు సిబ్బంది స్పోర్ట్స్ ఆఫీసర్ సమక్షంలో ఐటిడిఏ పిఒ టాస్ వేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాలలో పనిచేసే అధికారులతో పాటు తన సిబ్బంది ప్రతిరోజు కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రముఖులకు మరియు గిరిజన ప్రజలకు వారికి కావలసిన పనులు చేసి పెట్టి విధినిర్వణంలో అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఉద్యోగస్తులు శారీరక, మానసిక ఒత్తిడి నుండి బయటపడడానికి అప్పుడప్పుడు ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన మేధాశక్తి పెరిగి విధినిర్వహణలో తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు.

ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి దాదాపు 11 నెలల కాలంలోనే గిరిజన కుటుంబాల అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేస్తున్నారని, గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం ఈ సంవత్స రం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఫలితాలె ఇందుకు నిదర్శనమని అలాగే అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో పాటు అలాగే ఆర్గానిక్ ఫుడ్ కూడా అందుబాటులో తీసుకువచ్చిన ఘనత ప్రాజెక్టు అధికారికి దక్కుతుందని, గిరిజనులకు సేవలు చేస్తున్న ఉద్యోగాలలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపాలని నూతన వరవడిని తీసుకురావడం మరియు ఉద్యోగుల నైపుణ్యాలను వెలికితీయడానికి మంచి టోర్నమెంట్స్ ఏర్పాటు చేసినందుకు ఉద్యోగస్తులు ఆయనకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఏటీడీవోల జోన్లుగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో హోరా హోరీగా జరిగిన ఈ టోర్నమెంట్ లో భద్రాచలం ఏ టి డి ఓ టీం పై భద్రాచలం ఐటీడీఏ పీవో క్రికెట్ టీం కప్పును సొంతం చేసుకుంది, టీం రన్నర్ గా ఏ టి డి ఓ భద్రాచలం టీం నిలిచింది.

ఈ క్రికెట్ టోర్నమెంట్ కు ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం మరియు స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు నేతృత్వంలో నిర్వహించడం జరిగిందని, ఈ టోర్నమెంట్ కు అంపైర్లుగా రామారావు, వెంకటేశ్వర్లు వ్యవహరించారని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా, రన్నర్ గా నిలిచిన బృందం తో పాటు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట్ నారాయణ, నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ శంకర్, ఎం. బాలు, పి. వెంకటేశ్వర్లు, హరికృష్ణ, వార్డెన్ కబీర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత విద్యాభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం: సీఎండీ బలరామ్

**- సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ సీ ఈ భవంతి ప్రారంభం**



**కొత్తగూడెం, మే 25 – ప్రభాతవార్త:**

వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తరగతి గదుల నిర్మాణానికి సహకరించడం తమ సంస్థకు ఎంతో గర్వకారణంగా ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఆధునికీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖ లో దాదాపు రెండు కోట్ల రూపాయల సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన తరగతి గదుల కాంప్లెక్స్ ను ఆయన యూనివర్సిటీ ఉప కులపతి శ్రీ కుమార్ మొలుగారం తో కలిసి ప్రారంభించారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి కూడా పూర్తిస్థాయిలో సహకరించిందని, అలాగే ప్రస్తుత ఉస్మానియాలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో సింగరేణి తరఫున అధ్యాపకులను కేటాయించిందని, ప్రొఫెసర్ ఛైర్ పథకం కింద నిధులు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇవే కాకుండా పెద్దపల్లి జిల్లాలో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉప కులపతి శ్రీ కుమార్ మొగులారం మాట్లాడుతూ... 13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని, ఉస్మానియా యూనివర్సిటీకి సింగరేణి అందించిన ఆర్థిక సహాయం మరువలేనిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ బోధన తిరిగి ప్రారంభించేందుకు కూడా పూర్తి సహకారం అందించిందని కొనియాడారు. ఇకపై కూడా సింగరేణి తన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, ఈసీఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ డి.రామకృష్ణ, సింగరేణి అధికారులు ఎన్.భాస్కర్, జి.రమేశ్, సతీష్ పాల్గొన్నారు.



## రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

**జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధం**

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త :**

రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలను కామే పల్లి మండల పరిధిలోని కామే పల్లి, కొండాయిగూడెం సొసైటీ కార్యాలయాల్లో పంపిణీ చేయ నున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి ఆదివా రం తెలిపారు. కామేపల్లి సొసై టీలో 50 శాతం రాయితీపై జీలుగు విత్తనాలను రైతులకుఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య చేతుల మీదుగా సోమ వారం పంపిణీ చేయడం జరు గుతుందన్నారు. జీలుగులు 200.10 క్వింటాలు, కొండాయి గూడెం సొసైటీలో జీలుగులు 50.10 క్వింటాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జనుము 40 కేజీల బ్యాగు రూ. 2150, జీలుగులు 30 కేజీల బ్యాగు రూ.2137.50, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు 50 శాతం రాయితీపై అందుబా టులో ఉన్నాయని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువుల వలన రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. విత్తన మోతాదు 12 నుంచి 15 కిలో లు ఎకరానికి సరిపోతుందని, 40 నుంచి 45 రోజుల దశలో రోటవేటర్ సహాయంతో భూమి లో కలియ దున్నాలని కోరారు. 100 కిలోల సూపర్ కుళ్ళదాని కి వేయాలని, సుమారుగా 30 నుంచి 35 కిలోల నత్రజని ఎక రానికి అందుతుందని సూచిం చారు. తుంగ, గరిక వంటి కలు పు మొక్కలను అడ్డుకుంటుం దని, భూమి కోతను చౌడును నివారిస్తుందని తెలిపారు. జిం గు మాంగనీస్ తదితర సూక్ష్మ పోషకాలను అందిస్తుందని కూడా తెలియజేశారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియో గం సద్వినియోగం చేసుకోవా లని ఆమె కోరారు. వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు రైతులు పాటించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకు మృతి

**తండ్రికి తీవ్ర గాయాలు**

**ఆరోగ్య పరిస్థితి విషమం**

**జాస్తిపల్లిలో విషాద ఛాయలు**

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త :**





రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకు మృతి చెందగా తండ్రి తీవ్రంగా గాయపడ్డారు. అతని ఆరోగ్య పరిస్థితి కూడా విషమంగా నే ఉంది. ఈ విషాదకర సంఘటనకు సం బంధించిన వివరములు గ్రామస్తుల కథ నం మేరకు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన బత్తుల వెంకటస్వామి అతని భార్య శార ద (35), కుమారుడు కార్తీక్ (14) ఖమ్మం లోని బంధువుల ఇంట్లో ఆదివారం జరిగిన ఫంక్షన్ కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా రఘు నాథపాలెం మండలం బూడిదంపాడు పవర్ గ్రిడ్ సమీపంలో రహదారి ప్రక్కన తాటి ముంజలు కొనుగోలు చేస్తుండగా ఇల్లందు నుండి ఖమ్మం వెళ్తున్న కారు వేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. దీంతో తల్లి శారద, కొడుకు కార్తీక్, తండ్రి వెంకట స్వామి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడి న వారిని ఖమ్మం వైద్యశాలకు తరలించ గా చికిత్స పొందుతూ తల్లి, కొడుకు మృతి చెందారు. తండ్రి వెంకటస్వామి ఆరోగ్య ప రిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు ఆసుప త్రి వర్గాల ద్వారా తెలుస్తుంది. ఒకే కుటుం బానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తల్లి, కొ డుకు మృతి చెందగా తండ్రి ఆరోగ్య పరి స్థితి విషమంగా ఉండటంతో వారి స్వగ్రా మమైన జాస్తిపల్లి గ్రామంలో విషాదం అలుముకుంది. ఈ సంఘటనతో కుటుం బీకులు, బంధువులు బోరున విలపిస్తున్నా రు. ప్రమాదం పట్ల గ్రామస్తులు తీవ్ర సం తాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సా నుభూతిని వ్యక్తం చేశారు. వెంకటస్వామి ఆరోగ్యపరంగా కోలుకోవాలని వేడుకుంటున్నారు.